


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 08-08-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 310 పేజీలు : 8 వెల : 1 రూపాయి



## ద్రవిడ నాట సూరీడు

# కరుణానిధి కన్నుమూత

- కంటతడి పెట్టుకున్న కరుణానిధి కుమార్తెలు
- ద్రవిడ ఉద్యమ సూరీడు.. కరుణానిధి
- సినీ రంగం నుంచి రాజకీయాలకు..
- ద్రవిడ ఉద్యమ త్రయం
- రాజకీయ వ్యూహాల్లో దిట్ట
- ప్రజాకర్షక పథకాలు
- రాజకీయ వారసుడిపై స్పష్టత
- తాజా బులెటిన్ విడుదల చేసిన వైద్యులు

చెన్నై: డీఎంకే అధినేత, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి (94) మంగళవారం సాయంత్రం కన్నుమూశారు. వయోభారం, అనారోగ్య సమస్యలతో గత కొన్ని రోజులుగా చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కరుణానిధి మంగళవారం సాయంత్రం తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు ప్రకటించారు. కరుణ మృతి వార్త తెలుసుకున్న ఆయన అభిమానులు, డీఎంకే శ్రేణులు ఆసుపత్రి వద్దకు భారీగా తరలివస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నగరంలో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. గోపాలపురంలోని కరుణానిధి నివాసానికి ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు చేరుకున్నారు.

**కంటతడి పెట్టుకున్న కరుణానిధి కుమార్తెలు**

డీఎంకే అధినేత కరుణానిధి ఆరోగ్య పరిస్థితి మరింత విషమించిందని కావేరి ఆసుపత్రి వైద్యులు ప్రకటించిన నేపథ్యంలో ఆయన కుమార్తెలు కనిమొళి, సెల్వి కన్నీటి పర్యంతమయ్యారు. గోపాలపురంలోని కరుణానిధి నివాసానికి కంటతడి పెడుతూ చేరుకున్నారు. వారి వెంట స్టాలిన్ భార్య దుర్గ కూడా ఉన్నారు.

మరోవైపు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చెన్నైకి బయలుదేరారు. ప్రస్తుతం ఆసుపత్రి వద్ద బందోబస్తును మరింత పెంచారు. ఇప్పటికే సినిమా థియేటర్లు ఈ రాత్రి ప్రదర్శనలను నిలిపివేశాయి. చెన్నైలోని వాణిజ్య సముదాయాలు మూసివేయాలని నిర్ణయించారు. నగరంలోని ప్రధాన రహదారులపై తరువాయి 2లో..


తండ్రి మరణ వార్త విని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కూతుళ్లు..


మా దేవుడు కరుణ ఇక లేరు.. నాయనా నాకు దిక్కెవరు..

## దేశం ఓ గొప్ప నేతను కోల్పోయింది!


కావేరి ఆస్పత్రి వద్ద గతంలో కరుణానిధిని కలిసిన ప్రధాని మోదీ (ఫైల్ ఫోటో)

దిల్లీ: డీఎంకే అధినేత, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆయన మృతిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారత రాజకీయ నాయకుల్లో అత్యంత సీనియర్ నేత కరుణానిధి. ఆయన మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆలోచనాపరుడు, మాస్ లీడర్, గొప్ప రచయితను మనం కోల్పోయాం. ప్రజల సంక్షేమం కోసమే ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు. ప్రాంతీయ అభివృద్ధి కోసమే కాకుండా జాతీయ తరువాయి 2లో..

### ట్రిపుల్ ఐటీ విద్యతో

# సంపన్నులు కావాలి

- ఇష్టపడి చదవాలి.. కష్టపడి కాదు..
- విద్యారంగానికి టీడీపీ పెద్దపీట
- ఒంగోలులో నేషనల్ సైన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తా
- యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయి
- అభివృద్ధి కోసం కేంద్రంతో పోరాడుతా
- ట్రిపుల్ ఐటీకి చంద్రబాబు శంకుస్థాపన



ప్రకాశం జిల్లా: రాష్ట్రంలో విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నామన్నారు ఏపీ సీఎం చంద్రబాబు. పామూరు మండలం దూబగుంటలో ఆయన ట్రిపుల్ ఐటీకి శంకుస్థాపన చేసి.. పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పామూరు, కనిగిరి వంటి వెనుకబడిన ప్రాంతంలో ట్రిపుల్ ఐటీని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు చంద్రబాబు. రాబోయే రోజుల్లో.. జిల్లాలో మైనింగ్, వెటర్నరీ, హార్టికల్చర్ యూనివర్శిటీలతో తరువాయి 2లో..

# బాధితుల కష్టం తీరుస్తా

### నేతన్నలకు జగనన్న హామీ .. వర్షంలోనూ కొనసాగిన పాదయాత్ర



కాకినాడ/ రౌతులపూడి: అంతర్జాతీయ చేనేత కార్మికుల దినోత్సవ సందర్భంగా బంగారయ్యపేటలో యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ గ్రామానికి చెందిన చేనేత కార్మికులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. వడిస చేత పట్టి, నూలు చుట్టి రాట్నం తిప్పారు. చేనేత కార్మికులు, ప్రతిపక్షనేత జగన్‌కు సమస్యలు విన్నవించుకున్నారు. చంద్రబాబు, నరేంద్ర మోదీ కలిసి చేనేత కార్మికులను నట్టేటలో ముంచేశారని ఆయనకు వివరించారు. చేనేత వస్త్రాలుపై జిఎస్‌టి మోపడంతో వస్త్రాల గిరాకీ తగ్గడంతో మా బ్రతుకులు ఒక్కపూట భోజనంతోనే సరిపెట్టుకోవలసిన పరిస్థితి దాపరించిందని కన్నీటి పర్వంతో తన ఆవేదన ఆయన వద్ద వెళ్లబుచ్చారు. దేవుని దయతో వచ్చే ఎన్నికల్లో మన ప్రభుత్వం వస్తే మూతపడ్డ ఆప్కో కొనుగోలు దుకాణాలు ద్వారా అమ్మకాలు చేసేందుకు చర్యలు చేపడతానని, చేనేత కార్మికులకు 40 యేళ్ళ వయస్సు వచ్చే సరికి ప్రభుత్వం ద్వారా నెలకు 2000 పించను అందిస్తామని, చేనేత కార్మికులకు వారి కుటుంబాలకు నేనున్నానంటూ అంతర్జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా తరువాయి 2లో..




## భూమిని పరిశీలించి కొనండి

### 22-ఎ దరఖాస్తులను పెండింగ్ లేకుండా వేగవంతంగా పరిష్కారం

### ప్రధాన భూ పరిపాలన కమిషనర్ మరియు స్పెషల్ చీఫ్ సెక్రటరీ అనీల్ చంద్ర పునేతా



విశాఖపట్నం: ప్రజలు భూమిని కొనే ముందు ఖచ్చితంగా అధినిషేధిత భూమి అవునో, కాదో పూర్తిగా పరిశీలించిన తరువాతనే భూలావాదేవీలను జరుపుకోవల్సిందిగా ప్రధాన భూ పరిపాలన కమిషనర్ మరియు స్పెషల్ చీఫ్ సెక్రటరీ అనీల్ చంద్ర పునేతా తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో 22-ఎ దరఖాస్తుల పరిష్కారం, 22-ఎ రిజిష్టర్ తయారీ మరియు ఇతర రెవెన్యూ అంశాలపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ తరువాయి 2లో..



# రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం

## విజయనగరం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు బెల్లాన చంద్రశేఖర్



విజయనగరం - వాయిస్‌టుడే : అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన చంద్రబాబుకు రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని విజయ నగరం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో వైఎస్‌ఆర్‌సిపి గర్జన పేరిట యువతకు చేసిన నయవంచనకు నిరసనగా మంగళవారం చేపట్టిన ర్యాలీను జెండా ఊపి బెల్లాన ప్రారంభించారు. ఎమ్మెల్సీ కోలగట్ల నివాసం నుంచి ప్రారంభమైన ఈ భారీ బైక్ ర్యాలీ రింగ్‌రోడ్డు, స్టేడియం, కోట, మూడులాంతర్లు, గంటస్తంభం, రైల్వే స్టేషన్, ఎత్తుబ్రిడ్జీ మీదుగా కలెక్టరేట్ వరకు సాగింది. ఈ సందర్భంగా బెల్లాన చంద్రశేఖర్ మాట్లా డుతూ 2014 ఎన్నికలలో మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు నాలుగు ఏళ్లు నిరుద్యోగ బృతి, ఇంటికో ఉద్యోగం అన్న ఎన్నికల హామీని పక్కనపెట్టి ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మళ్లీ యువతను మోసం చేసేం దుకు వెయ్యి రూపాయలు నిరుద్యోగ బృతి అంటూ ప్రకటన చేయడం యువత నమ్మేస్థితిలో లేదన్నారు. 10 లక్షల మందికి వేయి రూపాయలు చొప్పున నిరుద్యోగ బృతి ప్రకటించడం, రాష్ట్ర వ్యాప్తంగా 2.12 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్న అరకొర నోటిపికేషన్‌లతో నిరుద్యోగులను మోసగించడం సరికాదన్నారు. జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సంగంరెడ్డి బంగారు నాయుడు,జిల్లా విద్యార్థి విభా గం అధ్యక్షులు ఎం.ఎల్.ఎన్.రాజు, పట్టణ యువజన విద్యార్థి విభాగం అధ్యక్షులు అల్లు చాణక్యలు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రెండువేల నిరుద్యోగ బృతి నాలుగు సంవత్సరాలు మూడు నెలలకు గాను రాష్ట్రంలో ఉన్న ప్రతీ నిరుద్యోగికి లక్షా రెండువేల రూపాయలు బేషరతుగా చెల్లించాలన్నారు. ఖాళీగా ఉన్న 2.12 లక్షల పోస్టులను వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి శాస్వత ప్రాతిపదికన నియామకాలు చేపట్టాలన్నారు. జూట్ సోర్సింగ్ నియామకాలు ఆపాలన్నారు. గ్రూప్2ని గ్రూప్1లో విలీనం చేయాలన్న ప్రతిపాదన విరమించుకోవాలన్నారు. వెంటనే ఎపిపిఎస్‌సి రిక్రూట్‌మెంట్ క్యాలెండర్ ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విద్యార్థి విభాగం నాయకులు జి.వి.రంగారావు, జి.ఈశ్వర్ కౌషిక్, బోడశింగి ఈశ్వరరావు, గండ్రేటి సన్యాసిరావు, తాడ్డి సురేష్, పాట్నూరు కేశవ్, కరకవలస అనిల్, నెలపర్తి రాజ్‌కుమార్, కొయ్యాన జగదీష్, కరణం రమేష్, బోనెల తరుణ్, హర్షరాజు, అప్పలపైడి, బంగారు ఆనంద్, ఎం.నాగబాబు, కిలారిరాంబాబు, పీతల శ్రీను, కనకల అప్పన్న, బైక్ రమేష్, గుణ, పొంతపల్లి మురళి, అధిక సంఖ్యలో యువజన, విద్యార్థి విభాగం నేతలు పాల్గొన్నారు.



### తాటితూరు కళ్ళాలు, శింగనబంద గ్రామాలలో

## పొలం పిలుస్తోంది



భీమునిపట్నం : భీమిలి వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో భీమిలి మండలం తాటితూరుకళ్ళాలు, శింగనబంద గ్రామాలలో పొలం పిలోస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో బాగంగా భీమిలి సహాయ సంచా లకులు సి.హెచ్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వరిలో నీరు వేదజల్లడం వలన పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా పంట ఏడు నుంచి పది రోజుల ముందుగా వస్తుందని తెలిపారు.నేరుగా వేసిన వరి లో ఇరవై రోజుల తరువాత నోమిని గోల్డ్ అనే కలుపు మందును ఎకరానికి 80 ఎమ్మ్ పిచికారి చెయాలని సూచించారు.అనంతరం శింగనబంద లో మొక్కజొన్న పంటను పరిశీలించి కాండం లో పురుగు నివారణకు ఎకరానికి కోరోజాన్ 120 ఎమ్మ్ మందును పిచికారీ చెయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో భీమిలి మండల వ్యవసాయ ఆధికారిని సిహెచ్ సంధ్యా రత్న ప్రభ ఎం పి.ఇ.ఓ.సి.హెచ్. శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## పదిహేనువందల రోజులు పూర్తి చేస్తున్న నగర దర్శిని కార్యక్రమం



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు 37 వవార్డు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర గొర్ల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు ఆధ్వర్యంలో నగరదర్శిని (నగర వికాసం ) 1500 రోజులు చంద్రబాబు పాలన అభివృద్ధి, సంక్షేమ పథంలో ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని 37వవార్డు పరిధి బూత్ నెంబర్214, శ్రీనివాస్ నగర్ గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముందుగా స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజలను, కార్యకర్త లను ఉద్దేశించి గంకల అప్పారావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలన పదిహేనువందల రోజులు పూర్తి చేసిన సందర్భంగా అవకాశం ఇచ్చిన ప్రజలకు అయన అభినందనలు తెలియజేశారు. హేతుబద్ధత లేకుండా జరిగిన రాష్ట్ర విభజన లో 16 వేలకోట్ల లోటు బడ్జెట్, 22 మిలియన్ల యూనిట్లు విద్యుత్ కొరతతో ,నెత్తిన అప్పులు పెట్టి కాంగ్రెస్ ,బీజేపీ కలిసి రాష్ట్ర విభజన చేశాయి. ఉద్యోగాలు కలిపించే రాజధాని, పరిశ్రమలు లేవు, జలయజ్ఞం ధన యజ్ఞంమై సాగు నీరు లేకదెబ్బతిన్న రైతాంగాం, కరెంటు కోతలతో ముత పడ్డ పరిశ్రమలు, అంధకారంలో ఉన్న గ్రామాలు, కొత్త రాష్ట్రము లో జీతాలు ఇవ్వగలరా ! సంక్షేమ పథకాలకు నిధులు ఎలా! ప్రాజెక్టులు పూర్తి అయ్యేదెలా ! అని ప్రజలు భయపడ్డారు. కానీ మన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారాచంద్రబాబు నాయుడుఅనుభవంతో, ప్రతిష్టతతో, కష్టం తో రాష్ట్రాన్నీ ఇష్టంగా అభివృద్ధి, సంక్షేమ మార్గంలో నిలబెట్టారు. మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఎన్టీఆర్ భరోసా ఫెన్షన్ లు, డ్వాక్రా రుణమాఫీ, చంద్రన్న భీమా, ఎన్టీఆర్ వైద్య సేవ, చంద్రన్న పెళ్లి కానుక, అన్న కాంటీన్‌లు, అందరికి ఇల్లు, చంద్రన్న కనులు ( క్రిస్టమస్,రంజాన్,సంక్రాంతి), బీసీ, మైనారిటీ సంక్షేమము, కాపు, బ్రాహ్మణ, వైశ్య సంక్షేమము, తదితర పథకాలపై అయన ప్రజలకు వివరించారు. అలాగే నిరుద్యోగ యువతకు అండగా నిరుద్యోగ భృతి అందిస్తునందుకు వార్డ్ లోగల నిరుద్యోగుల తరుపున నారా చంద్రాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు.

# మత్స్యకారులకు వలలు, సైకిళ్లు పంపిణీ



గొలుగొండ : ప్రభుత్వం మత్స్యకారులకు రాయితీపై అందిస్తున్న వలలు, సైకిళ్లను సద్వినియోగం చేసుకోవాలని స్వదేశీ మత్స్యకారుల సొసైటీ అధ్యక్షుడు పోకనాటి శ్రీను అన్నారు. మండలంలో మత్స్యకారుల సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం అమ్మపేట, సాలికమల్లవరం, జోగుంపేట, గొలుగొండ, గాదంపాలెం, చోద్యం గ్రామాలకు చెందిన 32 మంది మత్స్యకారులకు వలలు, సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక రాయితీలు అందిస్తుం దన్నారు. ఎఫ్‌బిఒ రాజు మాట్లాడుతూ బిసి మత్స్యకారులకు 75శాతం రాయితీ, ఎస్‌టి, ఎస్టీ మత్స్యకారులకు 90శాతం రాయితీపై పంపిణీ చేస్తున్నామన్నారు. వాటి ద్వారా మత్స్యకారులు ఉపాధిని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఏడి నిర్మలకుమారి, మాజీ సర్పంచ్ పెదిరెడ్ల రాజు, నాయకులు మల్లేశ్వరరావు, సొసైటీ కార్యదర్శి మాణిక్యం పాల్గొన్నారు.






## చేపల చెరువులకు ఇరిగేషన్ నీటిని అరికట్టాలి

### సిపిఎం ఆధ్వర్యంలో రైతుల నిరసన



దేవరాపల్లి : రైవాడ జలాశయం ద్వారా విడుదల చేసే నీటిని అక్రమంగా చేపల చెరువులకు మల్లింపును వేంటనే అరికట్టాలని సిపిఎం డిమాండ్ చేసింది .ఈ మేరకు ఆయకట్టు రైతులు సిపిఎం అధ్వర్యంలో మంగళవారం దేవరాపల్లిలో రాస్తారోకో నిర్వహిం చారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు డి .వెంకన్న మాట్లాడుతూ ఒక పక్క ప్రస్తుతం వర్ష బావ పరిస్థితుల కారణంగా రైతులు వరినాట్లు వేయకుండా ఎదురు చూస్తుంటే, మరోపక్క జలాశయం నుంచి ఆయకట్టుకు అరకొరగా విడుదల చేస్తున్నా నీటిని దొంగ తనంగా ఆ నీటిని చేపల చెరువు లకు తరలిస్తున్నారని ఆరోపించారు. అయ కట్టుకు అందాల్సిన సాగునీరు అక్రమంగా తరలించుకుపోతున్న ఇరిగేషన్ ఆధికారులు కనీసం పట్టించుకోకపోవడం అన్యాయామన్నారు .దీనిపై సంబంధిత రైతులు ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని అరోపించారు .తక్షణమే ఇరిగేషన్ ఆధికారులు స్పందించి చేపల చెరువులకు తరలిస్తున్న నీటిని అరికట్టి ,రైతులకు పుర్తి స్థాయిలో సాగునీరు అందించాలని అయన కొరారు. అనంతరం తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు .ఈ కార్యక్రమంలో సి హిచ్ .రాజు, బి.పేరయ్య , రాంబాబు, జె.ఈశ్వరరావు, కె.సన్యాసి, చిన్న దేముడు, ఎం.ఈశ్వరరావు, శంకరరావు తది తరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## టిపుల్ ఐటీ విద్యతో సంపన్నులు కావాలి

పాటు .. ఒంగోలులో నేషనల్ సైన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. చదువుకున్న విద్యార్థుల వల్ల కనిగిరి వంటి ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు సీఎం. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని.. హైదరాబాద్ కంటే గొప్పగా అమరావతిని తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రానికి ప్రపంచంలోనే ది బెస్ట్ యూనివర్శిటీలను తీసుకొస్తామని.. కేంద్ర నుంచి మంజూరైన 11వర్సిటీలను పూర్తి చేసేందుకు అవసరమైతే కేంద్రంపై పోరాటం చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం ఇన్నొవేషన్ వ్యాలీగా మారుతుందని ధీమాను వ్యక్తం చేశారు.

ప్రకాశం జిల్లాను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలబెడతామన్నారు చంద్రబాబు. జిల్లాల్లోని సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామన్నారు సీఎం. ఇకపై ప్రతి నెలా వెలుగొండకు వచ్చి.. ప్రాజెక్టు పనులు సమీక్షిస్తానన్నారు. రూ.37 కోట్లు కేటాయించి డెయిరీలో సమస్యలు పరిష్కరించానని, నిమ్జ్, దొనకొండ మెగా ఇండస్ట్రియల్ హబ్ వస్తే జిల్లాలోని యువతకు మరిన్ని ఉద్యోగాలు వస్తాయన్నారు. అలాగే జిల్లాలో పేపర్ పరిశ్రమ ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు చంద్రబాబు.

## ద్రవిడ నాట సూరీడు కరుణానిధి కన్నుమూత

బారికేడ్లను ఏర్పాటు చేశారు.

ద్రవిడ ఉద్యమ సూరీడు.. కరుణానిధి

ఆయన కథానాయకుడు కాదు.. అయినా లక్షలాదిమంది అభిమానులున్నారు.. సమ్మోహన శక్తి కలిగిన రాజకీయనేత కాదు.. కానీ తమిళనాడుకు ఐదుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. కేవలం తమిళనాడు రాజకీయాలే కాదు యావత్ భారతదేశ రాజకీయ చిత్రంపై ఆయన ముద్రబలంగా ఉంది. ద్రవిడ రాజకీయాల్లో మేరునగధీరుడిగా ప్రసిద్ధికెక్కిన డీఎంకే అధినేత ముత్తువేల్ కరుణానిధి తమిళ రాజకీయాలను దాదాపు అర శతాబ్దం పాటు శాసించారని చెప్పవచ్చు. తనకంటే ప్రజాకర్షణకలిగిన ఎంజీఆర్ ప్రభంజనంలో సైతం ఆయన తట్టుకొని నిలిచారు. కాలానికి ఎదురీదారు. అనేక అపజయాలను చవిచూశారు. అయినా మొక్కవోని ఆత్మవిశ్వాసంతో తమిళనాడు పగ్గాలు అందుకున్నారు. ద్రవిడ సంస్కృతి పరిరక్షణకు అహరహం శ్రమించిన నిత్యహాలికుడు కరుణానిధి.

సినీ రంగం నుంచి రాజకీయాలకు..

1924 జూన్ 3న తమిళనాడులోని తిరుక్కువాలైలో ఆయన జన్మించారు. బాల్యంలో ఆయన పేరు దక్షిణామూర్తి. బాల్యంలోనే నాటికల రచన, సాహిత్యంపై మొగ్గుచూపించేవారు. అప్పట్లో జస్టిస్ పార్టీ నేతృత్వంలో సాంఘిక సంస్కరణ ఉద్యమాలు బలంగా ఉండేవి. వీటి ప్రభావంతో విద్యార్థిగా ఉన్నప్పడే మరి కొందరు సహచరులతో కలిసి ఆల్ స్టూడెంట్ క్లబ్ అనే సంస్థను నెలకొల్పాడు. ద్రవిడ ఉద్యమంలో ఇదే తొలి విద్యార్థి సంఘం కావడం గమనార్హం. కల్లుకుడిలో జరిగిన ఉద్యమంలో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. అనంతరం తమిళ సినిమాలకు స్క్రీన్‌ప్లే రాయడం ప్రారంభించారు. పరాశక్తిలో సంప్రదాయవాదాన్ని తప్పుబట్టారు. అదే సమయంలో అంటరాని తనం, జమిందారీ వ్యవస్థకు వ్యతిరేకపోరాటం, ఆత్మాభిమానం.. తదితర అంశాలపై ఆయన రాసిన రచనలు సినిమాల్లో అస్త్రాలుగా మారాయి. నాస్తికవాదానికి మద్దతుగా అనేక రచనలు చేసేవారు.

ద్రవిడ ఉద్యమ త్రయం

ద్రవిడ ఉద్యమం అప్పటి సాంఘిక దురాచారాలను నిరసించింది. ఈవీ రామస్వామి పెరియార్, అన్నాదురైలతో పాటు కరుణాధి ఈ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. 1957లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 33 ఏళ్ల వయస్సులో ఆయన తొలిసారిగా ఎన్నికయ్యారు. అప్పటి నుంచి 2016 వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల వరకు ఓటమి అన్నది చవిచూడలేదు. ద్రవిడ మున్నేట్ర కళగం స్థాపనలో కీలక భూమిక వహించారు. 1967లో తొలి సారిగా తమిళనాడులో డీఎంకే అధికారంలోకి వచ్చింది. అన్నాదురై సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన 1969లో కన్నుమూయడంతో కరుణ పగ్గాలు అందుకున్నారు. అనంతరం సినీనటుడు ఎంజీ రామచంద్రన్ పార్టీ నుంచి వెళ్లిపోయి అన్నాడీఎంకే పేరుతో కొత్త రాజకీయపక్షాన్ని నెలకొల్పారు. అనంతరం ఎన్నికల్లో అన్నాడీఎంకే ఘనవిజయం సాధించడంతో సుదీర్ఘకాలం ఆయన ప్రతిపక్షనేతగా వ్యవహరించారు. ఎంజీఆర్ మరణానంతరం జరిగిన ఎన్నికల్లో డీఎంకే మళ్లీ ఘనవిజయం సాధించడంతో సీఎంగా బాధ్యతలు నిర్వహించారు. ఎంజీఆర్ తరువాత అన్నాడీఎంకే కార్యదర్శిగా జయలలిత ఎంపికయ్యారు. రెండు పక్షాల మధ్య రాజకీయాలు దేశ దృష్టిని ఆకర్షించేవి. 1957 నుంచి 2016 అసెంబ్లీ ఎన్నికల వరకు ఆయన పోటీచేసిన ప్రతిసారీ విజయం సాధించడం విశేషం.

రాజకీయ వ్యూహాల్లో దిట్ట

తమిళ రాజకీయాల్లో ఉద్వేగాలు ఉంటాయి. పరిస్థితులకు అనుగుణంగా ఆయన వ్యూహాలు రచించేవారు. ఒక సారి సార్వత్రిక ఎన్నికల్లో భాజపా హవాను ఆయన ముందే ఊహించారు. వెంటనే చిరకాల మిత్రపక్షం కాంగ్రెస్‌ను వదిలి భాజపాతో సీట్ల సర్దుబాటు చేసుకున్నారు. అనంతరం భాజపాకు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌కు స్నేహహస్తం అందించారు. పెద్ద పెద్ద రాజకీయ పండితులు కూడా పసిగట్టలేని పరిస్థితులను ఆయన ముందుగానే గుర్తించేవారు. 2004 నుంచి 2014 వరకు యూపీఏలో కీలక భాగస్వామిగా వ్యవహరించారు. 2009లో తమిళటైగర్లపై శ్రీలంక సైన్యం చేపట్టిన సైనికచర్యను నిరసిస్తూ నిరాహారదీక్షకు దిగడం సంచలనం సృష్టించింది.

రాజకీయ వారసుడిపై స్పష్టత

తన రాజకీయ వారసుడిగా కుమారుడు స్టాలిన్‌ను ప్రకటించారు. దీనిపై ఆయన ఇంకో కుమారుడు అళగిరి వ్యతిరేకత వ్యక్తంచేసినా కరుణ వెనకడుగు వేయలేదు. దేశంలోని సమకాలీన రాజకీయ పరిస్థితులపై ఆయనకు పూర్తి అవగాహన ఉండేది. దాదాపు 60 ఏళ్ల పాటు ద్రవిడ రాజకీయాల్లో వెలుగు వెలిగిన కరుణానిధి లేరంటే నమ్మశక్యం కావడం లేదు. ద్రవిడ నాట ఆయన ఎప్పటికీ సూర్యుడే. డా. కళంజర్ (కళాకారుడు)గా దేశప్రజలపై చెరగని ముద్రవేసిన కరుణానిధి ఎప్పటికీ మన గుండెల్లో ఉంటారు.

## బాధితుల కష్టం తీరుస్తా

జగన్ హామీ ఇచ్చారు. మద్యాహ్నం భోజనం ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించడాన్ని జగన్ తీవ్రంగా వ్యవతిరేకించారు. తన ప్రభుత్వం వచ్చిన వెంటనే మద్యాహ్నం భోజనం వండె పనిని అక్క, చెల్లమ్మలకే అప్పగిస్తాం, వారికి గౌరవేతనం పెంచి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పిల్లలకు పౌష్టిక ఆహారం అందేలా భోజనం ధరలు పెంచి, బిల్లులు సకాలంలో చెల్లిస్తామన్నారు. ఆడపడుచుల పట్ల చంద్రబాబు కర్కసంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. 231 ప్రజా సంకల్పయాత్రలో భాగంగా శంఖవరం నుంచి బయలు దేరిన జగన్ ప్రజాసంకల్ప యాత్రకు దారి పొడవునా మహిళలు, జగన్‌కు హారతులు పట్టి తిలకం దిద్దారు. వృద్దులు వయస్సు ఉన్నప్పటికీ ఫించనీలు ఇవ్వడంలో పక్షపాత ధోరణి చూపిస్తున్నారని, శృంగవరం గ్రామానికి చెందిన వృద్దుడు జగన్‌కు మొరపెట్లుకున్నాడు. అధికారంలోకి రాగానే రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ పించనీలు అందిస్తామని మాట ఇచ్చారు. అలాగే డ్వాక్రా మహిళలు,అంగన్ వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, జగన్‌కు వారి సమస్యలు తెలియజేశారు. ఈ పాదయాత్ర రౌతులపూడి శివారు బుచ్చియ్యపాత్రుడు చెరువు ఎదురుగా స్టోన్ క్రసర్ ఆవరణలో బసచేశారు.

## దేశం ఓ గొప్ప నేతను కోల్పోయింది!

పురోగతి కోసం కూడా ఆయన ఎంతో కృషి చేశారు. తమిళుల సంక్షేమానికి ఆయన కట్టుబడి ఉన్నారు. తమిళుల గొంతును ఆయన సమర్థంగా వినిపించిన వ్యక్తి.

అటువంటి వ్యక్తిని పలు సందర్భాల్లో కలుసుకునే అవకాశం నాకు కలిగింది. ప్రజాస్వామ్య ఆదర్శాలకు ఆయన కట్టుబడి ఉన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ఆయన దాన్ని ఎంతో వ్యతిరేకించిన విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. సాంఘిక సంక్షేమానికి ఆయన ఎప్పుడూ కట్టుబడి ఉన్నారు. తమిళనాడు సహా భారత్ ఓ గొప్ప నేతను కోల్పోయింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. ఆయన కుటుంబ సభ్యులకు దేవుడు అండగా నిలవాలని కోరుకుంటున్నా అని మోదీ ట్వీట్ చేశారు.

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కరుణానిధి మంగళవారం సాయంత్రం కావేరీ ఆస్పత్రిలో కన్నుమూసిన విషయం దిగ్భ్రాంతికి గురి చేసిందని ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేశారు.

## భూమిని పరిశీలించి కొనండి

అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో భూ సంబంధిత కేసులు నమోదవుతున్నాయని, కాబట్టి భూము లను కొనేటప్పుడు అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్, ఇతర సంస్థలకు బదలాయిం చబడిన, రాష్ట్ర ప్రభుత్వ మరియు కేంద్ర ప్రభుత్వ భూములు, సీలింగ్ భూములు, కోర్టు వివాదాలు, అభ్యం తరకరమైన భూములను 22-ఎ జాబితా నుండి తొలగించడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రస్తుతం మీ సేవ ద్వారా ఆన్‌లైన్‌లో వస్తున్న దరఖాస్తులను ఆర్‌డిఓలు, తహశీల్ధార్లు, రెవెన్యూ సిబ్బంది ఎటువంటి లోపాలు లేకుండా అంకితభావంతో పని చేయాలన్నారు. రెవెన్యూ అంశాలపై ఎప్పటికప్పుడు వీడియో కాన్ఫరెన్స్, టెలీ కాన్ఫరెన్స్ ద్వారా మోనటరింగ్ చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్‌కు సూచించారు.

జిల్లాలో 22-ఎ దరఖాస్తుల పరిష్కారంపై రెవెన్యూ అధికారుల పనితీరు బాగుందని సిసిఎల్‌ఎ అభినందించారు. విశాఖ జిల్లాలో నిర్వహించిన గ్రామ సభలలో మొత్తం 1617 దరఖాస్తులు రాగా అందులో 697 పరిష్కరింప బడినవని, మిగిలిన 920 దరఖాస్తులు విచారణలో ఉన్నా యన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ జి.సృజన, డిఆర్ఓ చంద్రశేఖరరెడ్డి, తేజ్ భరత్, సూర్యకళ, విశ్వేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్ధార్లు, కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సహకారంతోనే సమాజాభివృద్ధి

### నగర పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వి.జె.ఎఫ్. పాలకవర్గం



విశాఖపట్నం : సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయమని నగర పోలీస్ కమిషనర్ మహేష్ చంద్ర లడ్డా కొనియాడారు. ఇటీవలే పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన మహేష్ చంద్ర లడ్డాను మంగళవారం వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ పాలకవర్గం మర్యాదపూర్వకంగా కలుసుకుంది. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్. దుర్గారావులు నగరానికి సంబంధించిన ప్రగతి, అందులో జర్నలిస్టుల పాత్రను విపులంగా వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరం ప్రశాంతతకు మారుపేరుని, ఇక్కడ ప్రజలు కూడా అత్యంత సౌమ్యులన్నారు. పోలీస్, మీడియా పరస్పర సహకారంతో స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చెందుతున్న విశాఖ మరింత ప్రగతి సాధించే దిశగా కృషిచేస్తానని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా పోలీస్‌కమిషనర్‌ను వి.జె.ఎఫ్. పాలకవర్గం ఘనంగా సన్మానించి, సత్కరించింది. ఈ కార్యక్రమంలో వి.జె.ఎఫ్. అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్. దుర్గారావు, ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజు పట్నాయక్, పి. నానాజీ, కోశాధికారి పి.యన్. మూర్తి, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గసభ్యులు ఎం.ఎస్.ఆర్. ప్రసాద్, ఇరోతి ఈశ్వరరావు, గిరిబాబు, శేఖరమంత్రి, మాధవరావు, గయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భోగాపురం ఎయిర్ పోర్టు ప్రీ బిడ్డింగ్ నుంచి ఎఎఐను ఎందుకు తప్పించారు?

### ఇందులో అవినీతికి పూర్తి ఆస్కారం
### ఇది ఉత్తరాంధ్ర ప్రజానీక ప్రయోజనానికే వ్యతిరేకం
### ఉత్తరాంధ్రకు న్యాయం చేయాలని సిపిఎం డిమాండ్

విశాఖపట్నంః భోగాపురం ఎయిర్ పోర్టు ఫైనల్ బిడ్డింగ్ 2017 జూలై 31న జరిగింది. ఎల్-1 గా ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎఎఐ) జిఎంఆర్ ఇదే బిడ్డింగ్‌లో ఎల్-2గా వచ్చింది. ఎల్-1 రెవెన్యూ వాటా 30.2శాతం వుండగా జిఎంఆర్ 21.6శాతం మాత్రమే ఆమోదించింది.

ప్రభుత్వరంగ సంస్థ ఎయిర్ పోర్టు అథారిటీని రద్దు చేస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం చేయడం సరైనదికాదని సీపీఎం డిమాండ్ చేస్తోంది. ఇదే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎఎఐను రద్దు చేయడం ఉత్తరాంధ్ర ప్రజల ప్రయోజనానికి వ్యతిరేకం. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థను రద్దు చేయడం, సంవత్సరం తరువాత ప్రీ బిడ్డింగ్‌లు ప్రారంభించడం అవినీతికి పూర్తి అస్కారం వుందని భావించవచ్చు. ఈ బిడ్డింగ్ సంపాదించుకున్న వారు సమీకరించిన ప్రైవేట్ కంపెనీలు రావడం గొప్పగా రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటు.

రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్ పోర్టు ఆఫ్ అథారిటీ ఆఫ్ ఇండియా టెండర్‌ను ఖరారు చేసి ఉత్తరాంధ్ర ప్రజలకు న్యాయం చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది.

# ప్రభుత్వమే మధ్యాహ్న భోజనం పథకం నిర్వహించాలి

### మధ్యాహ్న భోజన కార్మికులపై బాబు ప్రభుత్వ నిర్భందాన్ని ఖండించండి

విశాఖపట్నంః మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని, ప్రైవేట్ స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వొద్దని సిఐటియు గ్రేటర్ విశాఖ నగర కమిటీ నిరసన తెలిపింది. శాంతియుతంగా నిర్వహించిన "ఛలో విజయవాడ" కార్యక్రమానికి హాజరైన మహిళలపై చంద్రబాబు ప్రభుత్వం పోలీసులతో అక్రమంగా అరెస్టులు చేయడాన్ని ఖండించింది. ఎల్ఐసి అంబేద్కర్ విగ్రహం నుండి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు నిరసన ర్యాలీ జరిగింది.

మంగళవారం సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, ఎం.జగ్గు నాయుడులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యహ్నభోజన పథకాన్ని బిజెపి, ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలకు ఇవ్వడాన్ని నిరశిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 80వేల మంది కార్మికులు పెద్ద ఎత్తున పోరాడు తున్నారన్నారు. ప్రభుత్వానికి తమ బాధలు చెప్పుకొవడానికి "ఛలో విజయవాడ" కార్యక్ర మాన్ని చేపట్టిన మహిళా కార్మికులపై చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీవ్ర నిర్భందాన్ని విధించి పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడాన్ని నిరసిస్తున్నామన్నారు. ఈ రాష్ట్రంలో "చంద్రబాబు రాక్షస పాలన" సాగుతోందన్నారు. నిర్భందాలతో, అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, భవిష్యత్‌లో జరిగే ఎన్నికల్లో చంద్రబాబు తగిన మూల్యం చెల్లించుకోవలసి వుంటుందని హెచ్చరించారు.

శ్రామిక మహిళా నాయకురాలు, సిఐటియు నగర కార్యదర్శి పి.మణి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకానికి దేశ బడ్జెట్‌లో 12వేల కోట్ల రూపాయలు, రాష్ట్రంలో 324 కోట్ల రూపాయలు సంవత్సరానికి ఖర్చు పెడుతోందన్నారు. కానీ ఈ డబ్బులను కొందరు పె(గ)ద్దలు ఎత్తుకుపోవడాన్ని నిరసిస్తున్నారు. దీనిని డ్వాక్రా మహిళలకు అప్పగించి దాదాపు 15 సంవత్సరాల నుండి అనేక కష్టాలను ఓర్చి, బిల్లులు రాకపోయినా, మెనూ చార్జీలు పెంచకపోయినా ఇచ్చిన బడ్జెట్‌తోనే సమర్ధవంతంగా ఈ పథకాన్ని నిర్వహిస్తూ పాఠశాల ఆవరణలోనే వేడివేడిగా పరిశుభ్రంగా పిల్లలకు పెడుతున్నారు. కాబట్టి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని, దీనిని ప్రైవేట్ సంస్థలకు ఇవ్వొద్దని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం నాయకురాలు మంగశ్రీ, రాజు, రాము, సిఐటియు నాయకులు ఎం.సుబ్బారావు, టి.నూకరాజు, జి.పోలేశ్వరరావు, యు.రాజు, అప్పలరాజు, అనపర్తి అప్పారావు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారికి సువర్ణ పుష్ప అష్టదళ పద్మారాధన



పూర్ణామార్కెట్ః శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం సువర్ణ పుష్ప అష్టదళ పద్మారాధన ఘనంగా జరిగింది. ఈ పూజలో 26 మంది దాతలు పాల్గొన్నారు. ఈ పూజ ప్రతీ మంగళవారం నిర్వహించబడును. పూజా రుసుము రూ. 1,116/-లుగా రుసుము వసూలు చేయబడును. ఈ రుసుము చెల్లించిన యెడల దంపతులు అనుమతించబడుదురు. రూ. 10,000/- రుసుము చెల్లించిన వారు మంగళవారం నిర్వహింపబడే కుంకుమ పూజలో నలుగురు దంపతులు పాల్గొనవచ్చునని ఆలయ ఇఓ తెలిపారు. లేదా రుసుముగా 2,515/- చెల్లించిన దంపతులు మాత్రమే అనుమతించబడుదురు అని ఆలయ డిప్యూటీ కలెక్టర్ మరియు కార్యనిర్వహణ అధికారిణి జె. మాధవి తెలియజేశారు.

***ధర్మకర్తలమండలి సమావేశం***

భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని నిర్ణయిస్తూ మంగళవారం ఉదయం 11 గంటలకు ఆలయ ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించింది. దేవాలయానికి గల ప్రైవేటు ఇళ్లు అమ్మకము మరియు కొనుగోళ్లపై దేవస్థాన అధికారులతో సంప్రదింపులు జరపడం, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి తీర్మానించుట జరిగినది.

ఈ సమావేశంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారిణి మాధవి, ధర్మకర్తల మండలి చైర్మన్ డబ్ల్యు. భాస్కరరావు మరియు కదా భాస్కరరావు, చలపతిరావు, వూన విజయకుమార్, పి. వెంకట రమణ, చీదరాల దుర్గా ప్రసాద్, ఓ. శివయ్య, ఎక్స్ అఫీషియో మెంబర్ బృందావన దేశికాచార్యులు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి వి. రాంబాబు, పి. రామారావు, ఎస్. సూర్యకుమారి, ఉపకార్యనిర్వహక ఇంజనీర్ సిహెచ్.వి. రమణ, సహాయ ఇంజనీరు కెఎస్ఎన్ మూర్తి, పర్యవేక్షకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సూర్యంకు ఘన నివాళి



విశాఖ సిటీః సిపిఎం జిల్లా నాయకులు కామ్రేడ్ ఎం.సూర్యనారాయణ 4వ వర్ధంతి సభ సిపిఎం జిల్లా కార్యాలయంలో మంగళవారం సిపిఎం నగర కార్యదర్శి వి.ఎస్.పద్మనాభరాజు అధ్యక్షతన జరిగింది. ఆయన చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.నరసింగరావు, సిపియం నాయకులు జి.ఎస్.రాజేశ్వరరావు, పద్మనాభరాజులు పూలమాలవేసి నివాళు లర్పించారు. సిపిఎం పార్టీ జిల్లా కార్య వర్గ సభ్యునిగా, సిఐటియు జిల్లా అధ్యక్షునిగా పనిచేసిన సూర్యనారాయణ జీవిత విశేషాలను వి.ఎస్.పద్మనాభరాజు వివరించడమైంది.

ఈ వర్ధంతి సభలో సిహెచ్.నరసింగరావుగారు మాట్లాడుతూ అతి చిన్నవయస్సులోనే సిపిఎం పార్టీ ఉద్యమంలోకి వచ్చిన సూర్యనారాయణ లేని లోటు తీర్చలేనిదన్నారు. విద్యార్థి దశ నుండే ప్రజానేతగా ఎదిగాడని వారన్నారు. ఏజెన్సీలో బాధ్యతలు అప్పగించినా ఎన్నో కష్టాలకోర్చి దాదాపు 15 ఏళ్లు అక్కడ ఉద్యమ నిర్మాణంలో కీలకభూమిక వహించారన్నారు. సిపియం పార్టీని ఏజెన్సీ ప్రాంతంలో గ్రామగ్రామానికి సమస్యలను అధ్యయం చేయడం, వాటిని తీసుకోవడంలోనూ, పోరాటాలు నిర్వహించడంలో సూర్య మంచి నేర్పరన్నారు.

రాజేశ్వరరావు గారు మాట్లాడుతూ ఆయన ఏ ఆశయం కోసం కృషిచేశారో ఆ ఆశయ సాధన కోసం మనం కృషిచేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళని తెలియజేశారు. ఈసభలో సిపియం నాయకులు జివిఎన్. చలపతి, ఎ.ఎన్.స్వామి, వి.కృష్ణమూర్తి, ఎ.రాజు, విహెచ్.దాసు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులపై ఆర్టీవో సిబ్బంది దాడులు ఆపాలి ....



కంచరపాలెం : ఆటో కార్మికులపై ఆర్టీవో సిబ్బంది దాడులు ఆపాలని మంగళవారం ఉదయం కంచరపాలెం,ఊర్వశి కూడలి మర్రి పాలెం తదితర ప్రాంతల్లో ఆటో కార్మికులు బంద్ నిర్వహించారు. ఈ మేరకు ఎక్కడికక్కడే ఆటోలను నిలిపి బంద్ చేసారు. ఎంవీ యాక్ట్ సవరణ బిల్లు రద్దు చేయాలని కోరుతూ సిఐటియు,ఎఐటియుసి పలు అఖిలపక్ష కార్మిక సంఘాలు ఈ బంద్ లో పాల్గొన్నాయి .ఆటో కార్మికులపై వివక్షత చూపకుండా ఆర్టీవో యాజమాన్యం కొరడా ఝుళిపించడం ధోరణి అని ఈ సందర్భంగా ఆటో కార్మికులు ఆవేదన వ్యక్తం చేసారు .ఆటో కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఈ పోరాటం ఆగదని ఈ సందర్భంగా ఆటో కార్మికులు పేర్కొన్నారు ఈ బంద్ కార్యక్రమంలో పలు కార్మిక సంఘాలు అధిక సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొన్నారు .

# ఏయూ వీసీతో భేటీ అయిన పోలీస్ కమిషనర్

### శాంతి భద్రతలపై చర్చించిన అధికారులు



**పోలీస్ కమీషనర్ మహేంద్ర చంద్ర లడ్డాను అభినందిస్తున్న వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు**

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావును నగర పోలీస్ కమీషనర్ మహేంద్ర చంద్ర లడ్డా మంగళవారం ఉదయం సమావేశమయ్యారు. పదవీ బాధ్య తలు చేపట్టిన తరువాత తొలిసారిగా వర్సిటీకి విచ్చేసి వీసీతో మర్యాద పూర్వకంగా సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా నూతన సీపీగా నియమితులైన మహేంద్ర చంద్ర లడ్డాను వీసీ పుష్పగుచ్ఛంతో సత్కరించారు. అనంతరం వీరు వర్సిటీలో శాంతి బధ్రతలపై చర్చించారు. పోలీసు శాఖ పరంగా అవసరమైన పూర్తి సహ కారం అందిస్తామని సీపీ తెలిపారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీని సందర్శించిన నావికాదళ అధికారులు

ఏయూ : ఆంధ్ర విశ్వ విద్యాలయాన్ని నావికా దళ విద్యా విభాగం ప్రిన్సిపల్ డైరెక్టర్ కమోడోర్ రోథాస్ సింగ్ మంగళవారం సందర్శించారు. వర్సిటీ వీసీ ఆచార్య జి. నాగేశ్వర రావు ఇతర అధికారులతో ఆయన సమావేశ మయ్యారు. నావికాదళ ఉద్యోగులకు ఉన్నత విద్యను అందించే దిశగా ఏయూతో అవగాహన ఒప్పందం చేసుకోవాలని ఆకాంక్ష వ్యక్తంచేశారు. ఉదయం ఏయూ ఇసి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో రోథాస్ సింగ్ మాట్లాడుతూ నావికాదళ ఉద్యోగులకు పిహెచ్‌డిలలో ప్రవేశాలకు కల్పించడం, ఎంటెక్, ఎంబిఏ, పిడి డిప్లమో ఇన్ మేనేజ్‌మెంట్, డిప్లమో ఇన్ ఆంటర్నేషనల్ మేరిటైం లా, సైబర్ సెక్యూరిటీ, బిటెక్, బిఎస్సీ డిగ్రీలలో లేటరల్ ఎంట్రీ దూరవిద్యలో ప్రవేశాలు అందించే అంశాలపై వీసీతో చర్చించారు.

# 9 నుంచి మున్సిపాలిటీలో గ్రామదర్శిని

నర్సీపట్నం : మున్సిపాలిటీలో ఈ నెల 9 నుంచి గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహిస్తున్నాని మున్సిపల్ కమిషనర్ జె. సురేంద్ర తెలిపారు. నవంబర్ 8వ తేదీ వరకు ప్రతీ గురు, శుక్రవారాల్లో ఈ కార్యక్రమం చేపడతామన్నారు. వార్డుల్లో గత నాలుగు సంవత్సరాల్లో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళతామన్నారు. ఈ నెల 9న బిసి కాలనీలో గ్రామదర్శిని ప్రారంభమవుతుందని చెప్పారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



కంచరపాలెంః జీవీఎంసీ 41 వార్డు ఇండస్ట్రియల్ ఎస్టేట్ పార్క్ వద్ద విశాఖ వైస్సార్సీపీ పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త ఎం వి వి సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లబించింది . కార్యక్రమంలో 3 స్టార్ వాకర్స్ క్లబ్ సభ్యులు సుమారు 500 మంది పైగా పాల్గొన్నారు . ఈ మేరకు వారికీ సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు .ఈ సందర్భముగా విశాఖ వైస్సార్సీపీ పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త మాట్లాడుతూ ప్రతిరోజూ గంట పాటు వ్యాయామం చేయడం ఎంతో ప్రశాంతతను కలిగిస్తుందని అన్నారు. నేటి సమాజంలో మనమంతా ఆనందం, ఆరోగ్యం మరచి డబ్బుల వెంటపడి అనర్థాలు కొనితెచ్చుకుంటున్నామని అన్నారు. కుటుంబ వ్యవస్థతో ఎన్నో ఒత్తిళ్లకు దూరం కావొచ్చని.... నిత్య జీవితంలో వ్యాయామం -కుటుంబ వ్యవస్థ ఒక భాగం కావాలని ఆకాంక్షించారు. ప్రకృతితో అనుసంధానమై చేస్తే ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ప్రస్తుతం శారీరక వ్యాధుల కంటే మెదడుకు సంబంధిత వ్యాధులు ఎక్కువ వస్తున్నాయని... దీనికి ఒత్తిళ్లే కారణమన్నారు. మెదడును నియం త్రించుకోవాలంటే రోజులో ఒక గంట వ్యాయామం గొప్ప సాధనమని తెలిపారు. రోగం వస్తే డాక్టర్లు మందులు ఇవ్వగలుగుతారు కానీ.... ప్రకృతి వల్ల పొందే ఆరోగ్యాన్ని ఇవ్వలేరన్నారు. ప్రతీ ఒక్కరు ఒత్తిడికి లోనయినప్పుడు ఉదయం వ్యాయామం ప్రతిరోజూ క్రమం తప్ప కుండా చేస్తే ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. సంపద ఆనందాన్ని ఇవ్వదని..., మానవ సంబంధాలు మాత్రమే ఆనందాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. యోగా , వ్యాయామం అనేది ఒక కులానికి, మతానికి సంబందించిన విషయం కాదని అయన స్పష్టం చేశారు. .తదనంతరం వాకర్స్ క్లబ్ ఆయనను ప్రత్యేకముగా సన్మానించి అభినందించారు .ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కె .కె రాజు, 41 వార్డు వైస్సార్సీపీ అధ్యక్షుడు చల్లా ఈశ్వరావు , కడితి చిరంజీవి , 3 స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు పెతకం శెట్టి సుకుమార్ , కార్యదర్శి జె .ఉమామహేశ్వరావు మరియు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు .



# సాంకేతికత బదలాయింపుతో అభివృద్ధి

### జపాన్ అంబాసిడర్ కెంజి హిరమత్సు



ఆంధ్రా యూనివర్సిటీ : సాంకేతికత బదలాయింపుతో భారత్‌లో అభివృద్ధికి జపాన్ కృషిచేస్తోందని జపాన్ అంబాసిడర్ కెంజి హిరమత్సు అన్నారు. మంగళవారం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన జపాన్-భారత్ దేశాల సంబంధాలు అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జపాన్‌కు చెందిన 1369 సంస్థలు భారత్‌లో పనిచేస్తున్నాయన్నారు. దేశంలో వినియోగిస్తున్న 60 శాతం కార్లను జపాన్ సంస్థలే తయారు చేయడం జరుగుతోందన్నారు. భారత్‌లో తయారు చేసి కార్లు విదేశాలకు సైతం ఎగుమతి చేయడం జరుగుతోందన్నారు.

జపాన్ దేశంలో బౌద్దం ప్రధాన భూమిక పోసిస్తోందన్నారు. జపాన్ విభిన్న సంస్కృతులను గౌరవిస్తుందని, ఇతరుల నమ్మకాలను గౌరవిస్తుందన్నారు. పాఠశాలతో పాటు ఇంటిలో సైతం విద్యార్థులకు అవసరమైన విద్యను అందించడం జపాల్‌లో సాధారణ విషయమన్నారు. అత్యుత్తమ నాణ్యత కలిగిన ఉత్పత్తులను అందించడం జపాన్ ప్రత్యేకతన్నారు. 2000 సంవత్సరం నుంచి నేటి వరకు భారత్‌తో విభిన్న రూపాలలలో జపాన్ కలసి పనిచేస్తోందన్నారు. భారత్ అంటే తమకు ఎంతో ప్రత్యేకమన్నారు. ఇరుదేశాల ప్రధానులు ప్రతీ సంవత్సరం పర్యటించడం సాధారణ విషయంగా జరుగు తుందన్నారు. భారత్‌కు రష్యా తరువాత అత్యంత స్నేహాన్ని కలిగిన దేశంగా జపాన్ నిలుస్తోందన్నారు. ఉత్పత్తి రంగంలో జపాన్ అధికంగా పెట్టుబడులు పెట్టిందన్నారు. 2023 నాటికి ముంబాయి-అహ్మదాబాద్‌ల మధ్య హైస్పీడ్ రైలును ప్రారంభించే దిశగా పని జరుగుతోందన్నారు. ఎంతో సురక్షితంగా ప్రమాద రహితంగా వీటి నిర్వహణ జరుగుతోందన్నారు. రక్షణ సాంకేతికతలో సైతం ఇరుదేశాల పరస్పర సహకారం అందించుకోవడం జరుగుతోందన్నారు. జపాన్‌ను సందర్శించే పర్యాటకులు, విద్యార్థుల సంఖ్య పెరుగుతోందన్నారు. భాష అవరోధం కాదని, సాంస్కృతిక వైవిధ్యత జపాన్‌లో దర్శనమిస్తుందన్నారు. జపనీయులకు భారతీయులంటే ఎంతో ఇష్టమన్నారు. భారతీయ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించడం జరుగుతుందన్నారు.

వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు మాట్లాడుతూ ఏయూ జాతీయ స్థాయిలో అత్యుత్తమ స్థానంలో నిలచిందన్నారు. వర్సిటీలో 13 వేల మంది విద్యార్థులు, 7 అనుబంధ కళాశాలల్లో చదువుకోవడం జరుగుతోందన్నారు. వర్సిటీ విశిష్టతలను వివరించారు.కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి, అకడమిక్ డీన్‌ఆచార్య ఎం.వి.ఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జపాన్ అంబాసిడర్‌ను వర్సిటీ తరపున సత్కరించి జ్ఞాపిక బహూకరించారు.

# విజయభాను

## సంపాదకీయం

## రగులుతున్న రాజకీయ సెగ

ఉత్తర కర్ణాటక ప్రాంతంలో పెల్లుబుకుతున్న నిరసనల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం దృష్టిసారించడం మంచిది. దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురై, అభివృద్ధికి, పాలనారంగంలో భాగస్వామ్యానికి నోచుకోని ఉత్తర ప్రాంత జిల్లాల్లో ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ క్రమంగా బలపడుతున్నది. ఈ నెల రెండవ తేదీన జరిగిన బంద్‌కు కొన్ని రైతు సంఘాలు, వాణిజ్య సంఘాలు, కన్నడ సంస్థలు మద్దతు ప్రకటించినప్పటికీ, ఉత్తర కర్ణాటక ప్రయోజనాల కోసం పోరాడుతున్న అన్ని సంస్థలు పాల్గొనలేదు. అయినప్పటికీ ఈ ప్రాంతంలోని పదమూడు జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు సాగాయి. ప్రత్యేక రాష్ట్రవాదులూ తమ గొంతు వినిపించారు. ముఖ్యమంత్రి కుమారస్వామి నేతృత్వంలోని జేడీఎస్ పార్టీకి దక్షిణ ప్రాంతంలో ప్రాబల్యం ఉన్నది. ఈ నేపథ్యలో మంత్రి పదవుల్లో, బడ్జెట్ కేటాయింపులో తమకు అన్యాయం జరిగిందనే ఆరోపణలు ఉత్తరాది నాయకుల నుంచి వినబడుతున్నాయి. ఉత్తర జిల్లాల్లో, కోస్తా ప్రాంతంలో బీజేపీ బలంగా ఉన్నది. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీ ఈ ప్రాంత ప్రజల అసంతృప్తిని ఎగదోస్తున్నదనేది జేడీఎస్ నాయకుల వాదన. ఉత్తర కర్ణాటక రగలడానికి రాజకీయ కారణాలు కూడా కారణం కావచ్చు. కానీ ఈ ప్రాంతం నిర్లక్ష్యానికి గురవుతున్నదనే ఆరోపణలో బలం ఉన్నది. కొత్త ప్రభుత్వానికి కొంత వ్యవధి ఇవ్వాలనే అభిప్రాయం ఉండటం, కొందరు పీఠాధిపతులు సంయమనం పాటించమని కోరడం, ఉత్తర కర్ణాటక కోసం ఉద్యమించే ప్రధాన సంస్థ కుమారస్వామితో చర్చలు జరిపి హామీలు పొందడం మొదలైన కారణాల వల్ల ఇటీవలి బంద్ పెద్ద ఎత్తున జరుగనప్పటికీ, ప్రజల్లో అసంతృప్తి మాత్రం పేరుకుపోయి ఉన్నదనేది గమనార్హం. భాషా ప్రాతిపదికన 1956లో ఉమ్మడి రాష్ట్రం ఏర్పడినప్పటినుంచి ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఉత్తర కర్ణాటక అభివృద్ధిపై శ్రద్ధ చూపించలేదు. సొంత రాష్ట్ర డిమాండ్ పెరిగినప్పుడల్లా, ఏవో కొన్ని హామీలు ఇచ్చి చల్లబరుస్తున్నారు. కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం ఉన్నప్పుడు, 2012లో హైదరాబాద్- కర్ణాటక ప్రాంతానికి ప్రత్యేక హోదా ఇస్తూ 371 అధికరణాన్ని సవరించారు. దీనిప్రకారం విద్య, ఉద్యోగ రంగాల్లో స్థానికులకు రిజర్వేషన్ లభించింది. ఈ ప్రాంత అభివృద్ధికి రూ.2,500 కోట్ల నిధిని ఏర్పాటుచేశారు. ఇదంతా నిప్పుల మీద నీళ్ళు చల్లినట్టుగా మారిందే తప్పా మౌలిక సమస్య పరిష్కారం కాలేదు. ఈ ప్రాంత అభివృద్ధికి చిత్తశుద్ధితో ఏ ప్రభుత్వమూ చర్యలు తీసుకోలేదు. దీంతో ఇప్పుడు మళ్ళా ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం మొదలైంది. అయితే కర్ణాటక రాష్ట్రంలోనే ఉండి తమ ప్రయోజనాలు సాధించుకోవాలనే వారూ ఉన్నారు. యువకుల్లో సొంత రాష్ట్ర ఆకాంక్ష బలపడుతున్నది. మాకు నదులు ఉన్నయి. గనులు ఉన్నయి. తాప విద్యుత్తు ఉన్నది. పుష్కలమైన సహజ వనరులు ఉన్నాయి. ఇప్పటివరకు ఏర్పడిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం వల్లనే వెనుకబడి ఉన్నాం. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుచేసుకోవలసిన సమయం వచ్చింది అనే అభిప్రాయం యువతలో ఉన్నది. మేం ప్రతి పనికి బెంగళూరు వెళ్ళవలసి వస్తున్నది. యువత కొలువు కావాలంటే బెంగళూరు వెళ్ళాలె. మాకు సొంత రాష్ట్రం ఏర్పడితే మా ప్రాంతంలో మా పాలన ఉంటుంది. రెవెన్యూ రాబడిలో హబ్బలి రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉన్నది. వ్యవసాయాధార పరిశ్రమలు పెట్టుకోవచ్చు. మా కాళ్ళ మీద మేం నిలబడగలం అని పారిశ్రామికవర్గాలు కూడా అంటున్నాయి. స్వాతంత్ర్యానికి ముందు ఒడెయార్ పాలనలోని మైసూరు సంస్థానం కన్నడ మాట్లాడే ప్రాం తం. రాజు విలీన ఒప్పందంపై సంతకం చేయడంతో స్వాతంత్ర్యం రావడంతోనే భారత్‌లో ఒక రాష్ట్రంగా (మైసూరు రాష్ట్రం) మారిపోయింది. ఇప్పటి కర్ణాటకలోని మూడింట రెండు వంతుల భూ భాగం ఇతర రాష్ట్రాల కింద ఉండేది. కొంత బొంబాయి రాష్ట్రంలో, మరికొంత మద్రాసు రాష్ట్రంలో ఉండేది. ఇప్పుడు హైదరాబాద్- కర్ణాటకగా చెప్పుకుంటున్న ప్రాంతం నిజాం పాలనలోని హైదరాబాద్ రాజ్యంలో భాగంగా ఉండేది. కన్నడవారు ఉండే చిన్న భూభాగమైన కూర్గ్ (కొడగు) కూడా విడిగా ఉండేది. మైసూరు రాష్ట్రంలోని ప్రజలు తమ భూములు సారవంతమైనవనీ, ఇతర ప్రాంతాలు కలువడం వల్ల నష్టపోతామని భావించారు. కానీ ఇతర ప్రాంతాల్లో అల్ప సంఖ్యాకులుగా ఉన్నవారిలోనే ఏకీకరణ ఆకాంక్ష బలంగా వ్యక్తమైంది. కర్ణాటక ఏకీకరణ ఉద్యమం ఇప్పుడు ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ వినిపిస్తున్న ఉత్తర కర్ణాటక నుంచే మొదలైంది. 1956లో మైసూరు రాష్ట్రంతో మిగతా ప్రాంతాలు విలీనమయ్యాయి.

# బాక్సైట్ జోలికొస్తే ఖబడ్దార్...

**- సిపియం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం**



విశాఖపట్నం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల మనోభావాలను గౌరవిస్తామని చెబుతూనే విశాఖ ఏజెన్సీలో బాక్సైట్ త్రవ్వకాల కోసం కొత్త నాటకాలకు తెరలేపుతున్నాయి. విశాఖ జిల్లా జర్రెలలో బ్లాక్-1, బ్లాక్-2, బ్లాక్-3 పాటు గూడెంలో వున్న బాక్సైట్ గనులను తవ్వేందుకు అనుమతించాలని నాల్కో సంస్థ 2017 మే నెలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు దరఖాస్తు చేసుకుందని కేంద్ర గనుల శాఖా సహాయ మంత్రి హరిబాయ్ పార్టీబాయ్ చౌదరి రాజ్యసభలో నిన్న తెలియజేశారు. దీనిని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టిడిపి లకు నిజంగా చిత్తశుద్ధి వుంటే గిరిజనుల మనోభావాల మీద గౌరవం వుంటే బాక్సైట్ తవ్వకాలకు విడుదల చేసిన జి.వో.నెం: 97తో పాటు బాక్సైట్ కోసం చేసిన అన్ని ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని సిపియం పార్టీ డిమాండ్ చేస్తుంది.

బాక్సైట్ విష ఖనిజం. బాక్సైట్ గనులు తవ్వకాలు వల్ల గిరిజనుల జీవితాలు, భూములు దెబ్బతినడంతో పాటు నీటివనరులు, పర్యావరణం దెబ్బతింటుందని, గిరిజన మనుగడకు విఘాతం కలుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెడచెవినపెట్టడం దుర్మార్గం. తవ్వకాలకు వ్యతిరేకంగా గిరిజనులు, ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్నా పట్టించుకోకుండా, వారిపై నిర్బంధాలు ప్రయోగించి, అక్రమ కేసులు బనాయించి జైళ్ళకు పంపిస్తున్నారు. చంద్రబాబు కల్లబొల్లి మాటలు చెప్పి గిరిజనులను మోసం చేస్తున్నారు. ఎలాగైనా బాక్సైట్ తవ్వి పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చి తమ పబ్బంగడుపుకోవాలని కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వాలు తహతహలాడుతున్నాయి. ఏజెన్సీలోని గిరిజన ప్రజల జీవితాలను అతలాకుతలం చేసే బాక్సైట్ తవ్వాలనే చూస్తే గిరిజన ప్రజల మద్ధతుతో పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఎం పార్టీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తుంది. గత సంవత్సరం అరకులో జరిగిన అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా బాక్సైట్ జివో 97ను రద్దు చేస్తామని చెప్పి నేటికీ సంవత్సరం గడుస్తున్నటికీ రద్దు చేయకపోవడం దుర్మార్గం.

చంద్రబాబు ప్రభుత్వానికి నిజంగా గిరిజనుల పట్ల ప్రేమ వుంటే మీ ప్రభుత్వ హాయంలో విడుదల చేసిన జి.వో.నెం: 97ను, అన్ని బాక్సైట్ ఒప్పందాలను సమూలంగా రద్దుచేస్తున్నట్లు ఉత్తర్వులు ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది.

# తక్షణమే ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి

## వైయస్ఆర్‌సీపీ నాయకుడు దువ్వాడ




శ్రీకాకుళం : శ్రీకాకుళంలో మంగళవారం వైయస్సార్ సిపి పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం భారీ ర్యాలీని వైయస్సార్సిపి కార్యాలయం నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా వైకాపా పార్లమెంటరీ ఇంచార్జి దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినప్పటినుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తిగా నిరుద్యోగులకు మోసం చేస్తున్నారని పేర్కొన్నారు . అలాగే రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖ సుమారుగా లక్షల్లో ఖాళీ వున్న నోటిఫికేషన్ ఇవ్వక పోవడంపై విచారం వ్యక్తం చేశారు, నిరుద్యోగులను మోసం చేయటం లో చంద్రబాబు దిట్ట అని పేర్కొన్నారు, ఎప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరుచుకుని తక్షణమే ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని కేటగిరీలలో ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని వైయస్సార్సీపి నాయకులైన ఎస్ అప్పల రాజు, పి రిషి, కామేశ్వరి, దాసరి మున్నా, మెంటాడ స్వరూప్, ధర్మాన నాయుడు, అంధవరపు సూరిబాబు, సిపి విద్యార్థి నాయకులు, తదితరులు పాల్గొన్నారు,

అనంతరం జిల్లా కలెక్టర్ ధనుంజయ్ రెడ్డిగారికి వినతి పత్రాన్ని సమర్పించారు.

# తల్లిపాల వారోత్సవాలు

భీమునిపట్నం : భీమిలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమిలి ఎంపి.పి. యరబాల కృష్ణవేణి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల ప్రాధాన్యంపై తల్లులకు సంపూర్ణ అవగాహన కల్పించాల్సిన బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలపై ఉన్నదని ఆమె అన్నారు తల్లిపాలతో బిడ్డకు కలిగే ఆరోగ్యం తల్లికి కలిగే ప్రయోజనాలు వివరించాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ పి ఓ బి కృష్ణవేణి అధ్యక్షత వహించారు పౌష్టిక ఆహార ల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు ఇందులో తాళ్లవలస పీహెచ్సీ ఎంపీహెచ్వో అప్పలకొండ భీమిలి ఆనందపురం పద్మనాభం మండలాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఏపి టిడ్కో హౌసింగ్ నిర్మాణానికి స్థలం పరిశీలన

భీమునిపట్నం : మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు మంగళ వారం భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు భీమిలి మండలం కాపులుపాడ పంచాయతీలో ఏపి టిడ్కో హౌసింగ్ నిర్మాణానికి స్థలం పరిశీలించారు. ఈ కార్య క్రమంలో భీమిలి మండల పార్టీ ప్రెసిడెంట్ డి ఏ ఎన్ రాజు , నాయకులు యరబాల అనిల్ ప్రసాద్ స్థానిక సర్పంచు నారు సంతోషి కుమారి, యల్లాజి తదితరులు పాల్గొన్నారు.



## సమకవి సమయం

### 'ఆంధ్రా అంతా అవినీతి ఖజానా'

ప్రజానాయకులె భస్మాసురులు
ప్రజా నాయకులె బకాసురులు
ప్రజా నాయకులె నరకాసురులు
ప్రజా నాయకులె మహిషాసురులు
ప్రజా నాయకులే వృషభాసురులు
ప్రజా నాయకులె దుశ్శాసనులు
ప్రజా నాయకులె చీడపురుగులు
ప్రజా నాయకులె దేశద్రోహులు
ప్రజా నాయకులే జాతిద్రోహులు
అవినీతికి, అక్రమాలకు,
అబద్ధాలకు, అధర్మాలకు,
మానభంగాలకు, మారణ హోమాలకు
దోపిడీలకు బంధుప్రీతికి
కులగజ్జికు, ప్రాంతీయ తత్వాలకు
మురా తత్వాలకు, భాషా దురభిమానాలకు
ప్రజాస్వామ్యాన్ని దోచుకుంటున్న
దౌర్భాగ్య జీవులకు
దొరల్లాగ కన్పిస్తున్న అసలు దొంగలే వీళ్లు
కుంబకోణాలే వీళ్ల సృష్టి
'ప్రజాస్వామ్యం' అని పేరు పెట్టి
'ప్రజాసేవ' అన్న ముసుగేసుకొని
ప్రజలను దోచుకుంటున్న చీడపురుగులు
అవినీతి నాయకులను పాతిపెట్టు
అవినీతి నాయకులను పాతరవేయి
బీదల కింత అన్నం పెట్టు
ఆంధ్రాలోని అవినీతిని కడుగు
ఎక్కడికక్కడే అవినీతి
అమ్మా దుర్గా కళ్లు తెఱు
యివియే నీకు హారతులు
అసలు సిసలైన పండుగ తల్లి

...కవితా రచన
ప్రొ.అప్పాజి భగవాన్

# పంచాంగం

మాసం : నిజ జ్యేష్ఠ ; తిథి : ద్వాదశి రా.11.19; మృగశిర ఉ.8.30; మ.వ.4.22ల 5.52. | **బుధవారం 08-08-2018**

**మేషం** : స్వర్ణకారులు, బంగారు వ్యాపారులకు పనివారలతో చికాకులు తప్పవు.ఉద్యోగ విరమణ చేసిన వారికి రావలసిన ప్రతిఫలాలు అందు తాయి. పొదుపు ఆవశ్యకతను గుర్తిస్తారు. **వృషభం** :వృధా ఖర్చులు తగ్గించుకోవాలన్న మీ యత్నం ఫలించదు. స్త్రీలకు పుట్టింటి వారి ఆదరణ, ఆకస్మిక ధనప్రాప్తి వంటి శుభ సంకేతాలున్నాయి. యాధృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. ప్రయా ణాలలో పరిచయం లేని వ్యక్తులతో మితంగా సంభాషించండి. **మిథునం** : కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు చికాకులు తప్పవు. నిరుద్యోగులు ఇంటర్వ్యూల్లో విజయం సాధిస్తారు. పత్రికా, వార్తా సంస్థల్లోని వారికి ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. మీ సంతానం పై చదువుల కోసం బాగా శ్రమిస్తారు. ఉపాధ్యా యులకు మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. **కర్కాటకం** : ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదని గమనించండి. విద్యార్థులకు హడావుడి, క్వారీ కాంట్రాక్టర్లకు ఊహించని ఆటంకాలెదు రవుతాయి. మీ బ్యాంకు పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కోవలసి వస్తుంది. **సింహం** : ఇతరులకు పెద్ద మొత్తంలో ధన సహా యం చేయడం మంచిది కాదు. సంఘంలో మీ మాటకు మంచి పేరు, ఖ్యాతి లభిస్తుంది. బ్యాంకు వ్యవహారాలలో చికాకులు తప్పవు. **కన్య** : విద్యార్థులకు కోరుకున్న కోర్సులలో ప్రవేశం లభిస్తుంది. ఎంతో కొంత పొదుపు చేయాలన్న మీ ఆలోచన ఫలిస్తుంది. మీ ఉన్నతిని చాటుకోవాలనే ఉద్దేశ్యంతో ధనం విరివిగా వ్యయం చేస్తారు. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేస్తారు. **తుల** : రాబడికి మించిన ఖర్చులుంటాయి. కపటం లేని మీ ఆలోచనలు, సలహాలు మీకు అభిమానుల్ని సంపాదించి పెడుతుంది. రైతులు వ్యవసాయ రుణాల విత్తనాల కోసం ఆందోళన చెందుతారు. నిర్మాణ పనులు, గృహ మరమ్మతులలో పెరిగిన వ్యయం ఆందోళన కలిగిస్తుంది. రవాణా రంగాల వారికి చికాకులు తప్పవు. **వృశ్చికం** : కొన్ని సందర్భములందు ధన నష్టము సంభవించును. స్త్రీలకు అర్జన, విలాస వస్తువుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. వ్యాపారాభివృద్ధికి చేపట్టిన ప్రణాళికలు, పథకాలు మున్ముందు మంచి ఫలితాలనిస్తాయి. **ధనుస్సు** : మీ వాహనం ఇతరుల కివ్వ డం మంచిది కాదని గమనించండి. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనాలను ఫలిస్తాయి. వాయిదా పడిన మొక్కుబడులు తీర్చుకుంటారు. **మకరం** : ఇంట మీ మాటకు వ్యతిరేకత ఎదురవుతుంది. ఇతరుల విషయాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. ప్రముఖులను కలుసు కుంటారు. ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. **కుంభం** : ప్రయాణాల వలన అధిక ధన వ్యయమవుతుంది. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులు అను కూలిస్తాయి. మొహమ్మాటాలు ఎదుర్కొంటారు. **మీనం** : వాణిజ్య ఒప్పందములకు అనువైన కాలం. పట్టుదలతో శ్రమించి అనుకున్న పనులు పూర్తి చేస్తారు. ఉద్యోగ విరమణ చేసిన వారికి రావలసిన బెనిఫిట్స్ అందుతాయి.



# విభీషణుడి ఔదార్యం

## సంకీర్తన

రామాయణంలో విభీషణుడి పాత్ర అంతగా ఉండకపోయినా... ఆయన పాత్రకున్న ఔదార్యం అంతా ఇంతా కాదు. రావణుడి వంటి దురాచారుడు జన్మించిన లంకలో విభీషణుడి లాంటి సాధువులు కూడా జన్మించారంటే చాలా ఆశ్చర్యంగా ఉంటుంది. గంజాయ వనంతో తులసి మొక్కలా చాలా పవిత్రమైన వ్యక్తి విభీషణుడు. రావణుడి సోదరుల్లో విభీషణుడు రెండోవాడు.

రావణుడు సీతను లంకకు తీసుకువచ్చినప్పుడు, వదిన మండోదరికి పరిస్థితిని వివరించి భర్తకు నచ్చచెప్పమని వేడుకున్నాడు విభీషణుడు. ఆమె చెప్తే మాత్రం వింటాడా? కాదు పొమ్మన్నాడు. ఇలాగే పలు విషయాల్లో అన్నకు వ్యతిరేకంగా ధర్మమార్గాన్ని పట్టాడు. రావణుడితో యుద్ధం చేసేందుకు రాముడు లంకకు వచ్చిన సమయంలో విభీషణుడు రాముడిని కలుసుకున్నాడు. రాముడికి మంచి మిత్రుడిగా మారి యుద్ధంలో సాయం చేశాడు.

రాక్షస కుటుంబంలో ఇలాంటి వ్యక్తి జన్మించాడా అని రాముడు సాధారణ మానవుడిలానే ఆశ్చర్యపోయాడు. కాగా, రావణుడి యుద్ధం తర్వాత లంకకు నిన్నే రాజుని చేస్తానని అన్నాడు రాముడు. సాధారణంగా ఓ రాజ్యంపై యుద్ధానికి వచ్చి గెలుచుకున్నవారికే ఆ రాజ్యం సొంతమవుతుంది కదా! అయినప్పటికీ, పరుల సొత్తు వద్దని ఆ రాజ్యాన్ని రావణుని సోదరుడైన విభీషణుడికి అప్పగించాలని భావించాడు రాముడు.

అప్పుడు విభీషణుడు రామా నాకు ఈ రాజ్యాలు, సుఖాలు అనుభవించాలని లేదు. నీ సోదరుడు భరతునికి పాదుకలు ప్రసాదించిన రీతిలోనే నాకు కూడా ప్రసాదించమని వేడుకున్నాడు.

ఇది విభీషణుడి ఔదార్యానికి తార్కాణంగా నిలిచింది. ఇంకా చెప్పాలంటే, రాజ్యాన్ని వదిలిన రాముని ఔదార్యంతో పోలిస్తే విభీషణుడి ఔదార్యం ఎక్కువనే చెప్పాలి.

తనకు రావలసిన రాజ్యాన్ని కాదన్నాడు విభీషణుడు.

రామ సేవలో రాజ్యాలు తుచ్ఛంగా భావించాడు. యుగ పురుషుడిగా చెరిగిపోని ముద్ర వేసుకున్నాడు. ఔదార్యానికి చక్కని ఉదాహరణగా నిలిచాడు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## పెదగంట్యాడలో
# ఎమ్‌పిఎమ్ ట్రస్టు 50వ వైద్య శిభిరం



విశాఖపట్నం : రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి మంగళవారం 52వ వార్డులోని పెదగంట్యాడ నడువూరులో 50వ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా డాక్టర్.ఎం.వి.వి.ఎస్.మూర్తి ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు.ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. నడువూరులో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో అధికశాతం మంది కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యలు గుర్తించారు. గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా మంగళవారం దంత పరీక్షలు 220 మందికి, కంటి వైద్య పరీక్షలు 250 మందికి, స్త్రీ సంబంధిత పరీక్షలు 200 మందికి, సాధారణ పరీక్షలు 250 మందికి నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యూ పోర్టు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సోమశేఖర్, తెలుగు దేశం నాయుకులు పి.జయరాజ్, దోడ్డి రమణ, కె.ఆనంద,పెంటయ్య, అమ్మెరు, బి.త్రినాద్ ట్రస్ట్ నిర్వాహకులు లేళ్ళ కోటేశ్వరావు, పి.వి.రామారెడ్డి, శంకరావు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతి 2000
# చెల్లించాలంటూ ధర్నా

భీమునిపట్నం : రాష్ట్రపభుత్వం ఎన్నికల హామీలు చేసిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతిని రెండు వేలకు పెంచాలని వైసిపి భీమిలి డివిజన్ యువజన విద్యార్థి విభాగాల డిమాండ్ చేశాయి తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేసి ఆయా విభాగాల నాయకులు ఆర్ ప్రభాకర్నాయుడు హరి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులకు ఎన్నికల్లో 2000 చెల్లిస్తామని చెప్పి ఇప్పుడు కేవలం వెయ్యి రూపాయలతో సరిపెట్టడం సరికాదన్నారు ఈ విధమైన చేతులు లేకుండా అందరూ నిరుద్యోగులకు వర్తింపజేసేలా మార్పు చేయాలని వారు డిమాండ్ చేశారు అనంతరం తాసిల్దార్ గంగాధరరావుకు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఝుంబజాఝుశ్రీశ్రీఱ కొండబాబు అల్లిబిల్లి నర్సింగరావు మరుపల్లి రాము కె రామకృష్ణ అప్పలసూరి రెడ్డి పృధ్వి జీరు వేణుగోపాల్ రెడ్డి గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి సిద్దంగా
# విద్యుత్ సబ్‌స్టేషన్

నాతవరం : మండలంలోని ఎంబి.పట్నం, గన్నవరం మెట్ట మధ్యలో నూతనంగా నిర్మించిన 33కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభానికి సిద్దంగా ఉంది. ప్రస్తుతం చినగొలుగొండపేట, నాతవరం గ్రామాల్లో 33కెవి విద్యుత్ సబ్‌స్టేషన్లు రెండు ఉన్నాయి. అయినప్పటికీ మండలంలోని వినియోగదారులకు పూర్తిస్థాయి విద్యుత్ సరఫరా చేయడం లేదు. దీంతో రూ.2కోట్లతో ఎంబి.పట్నం, గన్నవరం మెట్ట మధ్యలో కెవి.విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించారు. త్వరలో స్టేషన్ ప్రారంభించనున్నామని విద్యుత్‌శాఖ ఏఈ దాసరి చంద్రశేఖర్ తెలిపారు.

## ఆర్టీఓ, పోలీస్ అక్రమ దాడులను అరికట్టాలని, ఎంవియాక్టు సవరణ బిల్లు రద్దుకై
# మోటార్, ఆటోల బంద్ విజయవంతం




విశాఖపట్నం : కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వాలు రవాణా రంగ కార్మికవ్యతిరేక విధానాలు విడనాడాలని, ఆర్టీఓ పోలీస్ వేధింపులు ఆపాలని, జాతీయ రహదారులపై ఆటోలు నిషేదం ఎత్తివేయాలని, పెట్రోల్, డీజిల్ ధరలను జిఎస్‌టి పరిధిలోకి తీసుకురావాలని, ఈ-చలానా విధానం రద్దు చేయాలని కోరుతూ విశాఖనగరంలో విశాఖ ఆటోరిక్షా కార్మికసంఘాలు సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో బంద్ జరిగింది. ఈ బంద్ సందర్భంగా నగరంలో అన్ని ప్రాంతాలలోనూ ఆటో కార్మికులు తమ ఆటోలను ఇళ్ళ వద్దనే ఆపేసి రోడ్లమీదకు వచ్చి తమ నిరసన తెలియజేసారు. బంద్ వల్ల సుమారు 40వేల ఆటోలు రోడెక్కలేదు. ప్రయాణీకులు, స్కూల్ పిల్లలు ఆటోలు తిరగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బస్సుల కోసం గంటల తరబడి రోడ్ల మీద వేచివున్నారు. ఈ సందర్భంగా జివిఎంసి గాంధీ విగ్రహం దగ్గర ప్రారంభమైన ప్రదర్శన సంగమ్‌శరత్, ఆర్టీసి కాంప్లెక్స్, ఆశీల్‌మెట్ట మీదుగా తిరిగి జివిఎంసి వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా సిఐటియు, ఎఐటియుసి నాయకులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, ఎం.జగ్గునాయుడు, ఎస్.కె.రెహ్మాన్, జి.వామనమూర్తి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణారంగ కార్మికులపై తీవ్రమైన దాడి చేస్తున్నాయన్నారు. ఎం.వి.యాక్టు సవరణ చేయడం ద్వారా డ్రైవర్ల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. ప్రమాదం జరిగితే ప్రమాదానికి గల కారణాన్ని పరిశీలన చేయకుండా డ్రైవర్‌ని బాధ్యుడ్ని చేసి అతడిని జైల్లో పెట్టడం, లక్షలాది రూపాయలు అపరాద రుసుం విధించడం, వాహనాన్ని సీజ్ చేయడం, లైసెన్స్‌ను రద్దు చేయడం వంటి చర్యలకు పూనుకోవడం దుర్మార్గమన్నారు. అలాగే ఆటో కార్మికులు లక్షల రూపాయలు అప్పులు చేసి ఆటోలు కొనుగోలు చేసి స్వయం ఉపాధితో తమ కుటుంబాన్ని పోషించుకుంటుంటే ప్రభుత్వం వీరిపై ఈ-చలానాల పేరుతో 2వేల రూపాయలు వరకు ఫైన్లు వేస్తున్నారన్నారు. ఆర్టీఓ, పోలీస్ అధికారులు దాడులు చేస్తు ఆటోలను వారం రోజులపాటు సీజ్‌చేసి నిర్భందిస్తున్నారన్నారు. రాత్రి 7గంటల నుండి ఉదయం 5గంటల వరకు జాతీయ రహదారులపై ఆటోలు తిరగకూడదని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని ఇలా అయితే ఆటో కార్మికులు ఏరకంగా బ్రతకాలని ప్రశ్నించారు. ఆటో కార్మికులు ప్రభుత్వానికి పన్నుల రూపంలో, చలానాల రూపంలో, ఇతర ఫీజుల పేరుతో వేలాది రూపాయలు ఆదాయం చేకూరుస్తున్నారన్నారు. ఆటో కార్మికులకు వెల్ఫేర్‌బోర్డుని ఏర్పాటు చేయాలని, నగరంలో ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, పెంచిన థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్ ప్రీమియం రద్దు చేయాలని, ఉచిత బీమాసౌకర్యం కల్పించాలని, పిఎఫ్, ఇఎస్‌ఐ, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఈ బంద్‌తోనైనా కనువిప్పు కలిగి ఆటో, మోటార్ కార్మికులపై కక్షసాధింపు చర్యలు ఆపాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికలలో బిజెపి, టిడిపి ప్రభుత్వాలకు తగిన బుద్ధిచెప్తామని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో విశాఖజిల్లా మోటార్ ట్రాన్స్‌పోర్టు ఓనర్స్ ఐక్యవేదిక ఛైర్మన్ ఎం.జానకిరామిరెడ్డి, వాసుగారు, ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కె.సత్యనారాయణ, పి.రాజ్‌కుమార్, డి.అప్పల రాజు, పడాల గోవింద్, సింహాద్రి, బాబ్జి, సిఐటియు నాయకులు వి.కృష్ణారావు, ఎం.సుబ్బారావు, కె.నర్సింగరావు, గోవింద్, ఆలీ, కె.వి.రమణ మరియు ఎఐటియుసి నాయకులు అడ్డూరి శంకరరావు, అప్పారావు పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ బంద్‌ని జయప్రదం చేసిన మోటార్, ఆటో కార్మికులకు సిఐటియు, ఎఐటియుసి సంఘాలు అభినందనలు తెలియజేశాయి.

# చెత్త సేకరణలో ఆన్‌లైన్ మోనటరింగ్


ట్రాలీలో వేస్తున్న దృశ్యం

యలమంచిలి రూరల్ : పురపాలక సంఘంలో చెత్త సేకరణపై ఆన్‌లైన్ ద్వారా అధికారులు మోనటరింగ్ చేసే విధానం కిందట అమల్లోకి వచ్చింది. మైక్రో పాకెట్ విధానం ద్వారా కార్మికుల విధులను పర్యవేక్షిస్తున్నారు. ఈ విధానాన్ని జిల్లాలో యలమంచిలి, నర్సీపట్నం మున్సిపాలిటీల్లో అమలు చేస్తున్నారు. యలమంచిలిలో తడి, పొడి చెత్త సేకరణ విధానం అమలవుతున్నప్పటికీ చెత్త సేకరణలో భాగంగా స్కానర్లను ఉపయోగించే పద్దతికి శ్రీకారం చుట్టారు. రియల్ టైమ్ మానటరింగ్ సిస్టమ్ పేరుతో మున్సిపాలిటీలో 25 వార్డుల్లో ఉన్న 12,637 ఇళ్లకు గాను 8,830 గేట్లకు ప్రతీ ఇంటి గేటుకు రేడియం ఫ్రీక్వెన్సీ ఐడెంటిటి నెంబర్ల (ఆర్‌ఎఫ్‌ఐడి)ను ఏర్పాటు చేశారు. యలమంచిలి పురపాలక సంఘంలో 300 నుంచి 350 ఇళ్లను కలిపి ఒక మైక్రోపాకెట్‌గా ఏర్పాటు చేశారు. ఈ విధానంతో 32 మైక్రోపాకెట్‌లు విభజించారు. పారిశుద్య కార్మికునికి స్కానర్‌తో కూడిన గుర్తింపు కార్డు అందజేశారు. పారిశుద్య కార్మికుడు స్కానర్‌ను మెలో ఉంచుకోవాలి.

దీంతో కార్మికుడు చెత్త సేకరణ కోసం ఇంటి గేటు తీయగానే మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్‌లో సమయం నమోదవుతుంది. దీంతో కార్మికుడు చెత్త సేకరించారన్న సమాచారం క్షణాల్లో తెలిసిపోతుంది. మొత్తం 24 వార్డుల్లోనూ 32 మైక్రోప్యాకెట్ నుంచి 32 చెత్త సేకరణ ట్రాలీల ద్వారా సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నారు. మున్సిపాలిటీ పరిధిలో అమలు చేసిన ఈ విధానంతో సత్ఫలితాలు కనిపిస్తున్నాయని శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు తెలిపారు.

# వ్యవసాయ యాంత్రీకరణతో అధిక లాభాలు

రోలుగుంట : ప్రతీ రైతు యంత్రీకరణతో వ్యవసాయం చేయడానికి ముందుకు రావాలని వ్యవసాయాధికారిణి పి.విజేత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం బాహుబలి పేరుతో సరికొత్త పవర్ టిల్లర్‌ను గ్రీవ్స్‌కాటన్ సంస్థ సహకారంతో అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు.

దీని ధర రూ.1,83,248 కాగా, ఇందులో రైతు రూ.1,08248 చెల్లిం చాలని రాయితీ కింద రూ.75,000 ప్రభుత్వం అందిస్తోందన్నారు.

యంత్రీకరణ పథకం కింద మినీ ట్రాక్టర్లు, పెద్ద ట్రాక్టర్లు, వరి కోత యంత్రాలు, పవర్ టిల్లర్, టార్పలిన్స్ తదితర పరికరాలను రైతులకు అందిస్తున్నామన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రైతులు అపరాల సాగుపై దృష్టి సారించారు

రావికమతం : ఈ ఏడాది వేసవిలో కురిసిన అకాల వర్షాలతో వాతావరణం అనుకూలించి రైతులు అపరాల సాగుపై దృష్టి సారించారు. ఏప్రిల్, మే నెలల్లో కురిసిన అకాల వర్షాలు అపరాల సాగుకు మేలు చేకూర్చాయని చెప్పాలి. ఇప్పటికే వేరుశెనగ, నువ్వు, చోడి, మినుము, ఉలవ, కంది, మిరప తదితర అపరాల పంటల ఫలసాయం రైతులు చేతికొచ్చింది. ప్రస్తుతం పిల్లి పెసర కోత దశలో ఉన్నాయి. పిల్లి పెసర పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగపడుతుంది. రబీలో అపరాల సాగు సాధారణ విస్తీర్ణం 320 హెక్టారు. ఈ ఏడాది 275 హెక్టార్లలో సాగు చేశారు. నువ్వు 60 హెక్టార్లు, వేరుశెనగ 60, మినుము 75, పెసరు 160, బబ్బర 85 హెక్టార్లలో సాగు చేశారు. ఖరీఫ్‌లో వరి సాగునకు రైతులు ఇప్పటికే వరి ఆకు పోతలు పోశారు. పిల్లి పెసర కాయలు తీసుకొని, చెట్లను దమ్ములో కలియదున్ని పచ్చి రొట్ట ఎరువుగా ఉపయోగిస్తామని రైతులు తెలిపారు.

## బొప్పాయిలో
# ఆకుముడత తెగులు

రావికమతం : బొప్పాయి పంటకు ఆశించిన ఆకుముడత తెగులను సకాలంలో నివారించకపోతే తీవ్ర నష్టం వాటిల్లుతుందని కృషి విజ్ఞాన కేంద్రం కొండెంపూడి శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్.సత్తిబాబు, డాక్టర్ పి.గౌస్ సూచించారు. ఈ మేరకు వారు విలేకరులతో మాట్లాడుతూ వైరస్ తెగులు వల్ల ఆకులు ముడుచుకోవడంతో పాటు ఉండలుగా మారి వికృత రూపం దాలుస్తాయన్నారు.

కాయలు కూడా సహజ ఆకారాన్ని కోల్పోయి వంకరటింకరగా మారుతాయన్నారు. దీని నివారణకు థైమిథోయేట్ లీటరు నీటికి రెండు మిల్లీమీటర్ల మందు కలిపి పిచికారీ చేయాలన్నారు. అలాగే ఇస్పేట్ లీటరు నీటికి 1.5 గ్రాముల మందు కలిపి పది రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలని సూచించారు. బప్పాయిలో కాయ పరిమానం, నాణ్యత, దిగుబడి పెంచు కునేందుకు పది గ్రాముల యూరియా, జింక్ సల్ఫేట్ 1.5 గ్రాములు, బోరన్ ఒక గ్రాము లీటరు నీటికి కలిపి నెలకు ఒకసారి ఎనిమిది నెలలు పిచికారీ చేయాలని చెప్పారు.

## జిల్లాస్థాయి ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమ నివేదిక




విశాఖపట్నం: ఆగస్టు 1వతేదీ నుండి 7వ తేదీ వరకూ ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా విశాఖపట్నం జిల్లా స్థాయి కార్యక్రమం మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వరల్డ్ విజన్, విశాఖపట్నం ఎన్‌జివో వారి సహకారంతో జరిగింది. ఈ సంవత్సరం థీమ్ 'తల్లిపాలు సమర్ధవంతమైన జీవితానికి పునాది ఆరోగ్యకర జీవితానికి మంచి పోషణా పద్ధతి. ఈ కార్యక్రమంలో పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టవలసిన ఆవశ్యకతను, 6 నెలలు వరకు కేవలం తల్లిపాలు, 7వనెల నుండి అనుబంధ పోషకాహారం తల్లిపాలు ఇవ్వడంపై వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, న్యూట్రిషన్ ఎక్స్‌పర్ట్ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లాపరిషత్ 5వస్థాయి సంఘం ఛైర్‌పర్సన్ గాలి వరలక్ష్మి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను ప్రచారం చేయుటలో ఐసిడియస్ కీలకపాత్ర వహిస్తున్నది అని, వారికి మంచి సమాజాన్ని తీర్చిదిద్దే సత్తా ఉన్నదని తెలియజేశారు. వరల్డ్ విజన్ ఎన్‌జివో తల్లిపాల ఆవశ్యకతంపై రూపొందించిన పోస్టర్స్‌ని ఈ కార్యక్రమంలో రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వై.సునంద, ఎంవిఆర్ కుమారి, నర్సీపట్నం సిడిపిఓలు, సూపర్‌వైజర్స్, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు, కిశోరి బాలికలు పాల్గొన్నారు.


భీమునిపట్నం భీమిలి పోలీసు స్టేషన్ ప్రాగణంలో వనం మనం కార్యక్రమం జరిగింది. భీమిలి సి.ఐ. బాలసుర్యారావు, ఎస్ఐలు వాసునాయుడు, పి.శ్రీనివాస్ లు సుమారు వంద మొక్కలు మంగళవారం నాటారు.

EDUCATION
PASS IN SHORT PERIOD
(for Discontinued A.U)
B.A / B.Com / B.Sc / M.A / M.Com / M.Sc / Diploma / B.Tech / 10th / Inter One Sitting
9848721118, 9848731118

# పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు

## నర్సీపట్నం ట్రాఫిక్ ఎస్సై మురళీధర్

నర్సీపట్నం : స్థానిక శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో మంగళవారం వనం మనం పేరిట భారీ సంఖ్యలో మొక్కలు నాటారు. స్మార్ట్‌లివింగ్ కార్యక్రమంలో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రాఫిక్ ఎస్సై కె.మురళీధర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తీవ్ర స్థాయిలో పెరుగుతున్న వాతావరణ కాలుష్యం తగ్గించడానికి మొక్కలు ముఖ్య పాత్ర వహిస్తాయన్నారు. అందుకు ప్రతీ వ్యక్తి ఈ విషయంలో అవగాహన కలిగి మొక్కలు పెంచా లని పచ్చని చెట్లే ప్రగతికి మెట్లు అని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతో పాటు పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులను చైతన్యవంతులు చేస్తున్నామని, ప్రతీ విద్యార్థి పుట్టిన రోజు నాడు ఒక మొక్క నాటి పర్యావరణాన్ని పరిరక్షిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. మొక్కలు నాటండి..మొక్కలు పెంచండి... పర్యావరణాన్ని కాపాడండి అనే సందేశాలు రాసిన ప్లకార్డులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు శ్రీకన్య కూడలి నుంచి అబీద్‌సెంటర్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించి ప్రధాన సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఆర్ఐ మాకిరెడ్డి రమణ, డీన్ సంతోష్, ఇన్‌చార్జ్ సురేంద్ర, మైథిలి, సత్యప్రభలతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న ట్రాఫిక్ ఎస్సై మురళీధర్

మహారాజశ్రీ గాజువాక ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
**O.S.03/2018**
Between
శ్రీ కొవ్వాడ వెంకటరమణ ...వాది
మరియు
శ్రీ బొడ్డేటి శ్రీనువాసరావు ...ప్రతివాది
**దావా నోటీసు**
To,
బొడ్డేటి శ్రీనువాసరావు S/o.అప్పలనాయుడు
డోర్ నెం.6-13-8/1, ప్రస్తుతము
C/o. ఆదిమూర్తి, డోర్ నెం.6-13-8,
గాయత్రీ స్కూలు ప్రక్కన,
డ్రైవర్స్ కాలనీ, పాతగాజువాక,
విశాఖపట్టణము -26.
పై నెంబరు దావాలో మీకు ఎన్ని పర్యాయములు దావా నోటీసు జారీ చేసినప్పటికి మీరు దావా నోటీసు తీసుకోనందున నోటీసును పేపరు పబ్లికేషను ద్వారా జారీ చేయడమయినది. కనుక **తేది 31-08-2018 పగలు 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు దావా విచారించి మరియు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.
వాయిదా తేది : 31-08-2018
B.Yasodhara Vedamani
K.V.Ramana
Advocates
Gajuwaka,
Visakhapatnam.
Cell: 9246621519

IN THE HONOURABLE COURT OF THE IV ADDITIONAL DISTRICT AND SESSIONS CUM S.C.ST.COURT JUDGE AT VIZIANAGARAM.
MOP 350/17
Between
Katha Santosh Kumar ...Petitioner
And
M.Appala Raju etc ...Respondents
To
R2) Kandregula Rambabu S/o. late Chandrayya, Hindu, aged 45 years, owner of lorry AP 31 TD 5588, r/o D.No.43-21-7/8, Aseena Homes, Subbalaxminagar, Dwaraka Nagar, Visakhapatnam.
**NOTICE**
Please take notice that the above M.O.P.350/17 stands posted to **07-09-2018** for notice to the above respondent No.2, you should appear in person or through an Advocate at 1**0-30A.M** on the above said date in the above Honourable Court.
If you fail to appear on the said date above matter will be decided exparte.
B.SANJEEVA RAO
Advocate for petitioner

# యానాంలో జాతీయ ఇంజనీరింగ్ కళాశాలకు అనుమతి

## - మంత్రి మల్లాడి

యానాం: నియోజకవర్గంలో జాతీయ స్థాయి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు తెలిపారు. ఇటీవల ఢీల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను హెచ్ఆర్‌డి కార్యదర్శి రెడ్డి సుబ్రమణ్యంతో భేటీ అయ్యి జాతీయస్థాయి కళాశాల ఏర్పాటుపై చర్చించారు. దేశీయవ్యాప్తంగా ఎనిమిది ఇంజనీరింగ్ కళాశాలల మంజూరుకు కేంద్రం అనుమతిచ్చింది. దీనికి రాష్ట్రాలు కేంద్రపాలిగత ప్రాంతాలు 47 కళాశాలలు కావాలని కోరగా ఎనిమిది కళాశాలలు ఇచ్చేందుకు కేంద్రం అంగీకరించింది. యానాం ప్రాంతాన్ని ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకొని ఇంజనీరింగ్ కళాశాలను కేటాయించాలని కోరిన నేపధ్యంలో ఢిల్లీలో జరిగిన 13వ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు దేశవ్యాప్తంగా 9 కళాశాలలు ఇచ్చేందుకు కేంద్ర అనుమతిస్తు సంబంధిత నివేదిత ఉత్తర్వులను జారీచేసింది. ఈ ఉత్తర్వులు పుదుచ్చేరి ప్రభుత్వానికి, మంత్రి మల్లాడికి అందాయి. మొదటి దశలో సుమారు రూ. 29 కోట్లు కేటాయించడంతోపాటు పలు కోర్సుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధంచేశామన్నారు. యానాంలో జాతీయస్థాయి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటకు సహకరించిన పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణసామికి, మంత్రి కమల్‌కన్నన్‌కు, హెచ్ఆర్‌డి కార్యదర్శి రెడ్డి సుబ్రమణ్యంకు, వైఎల్ఎన్ రెడ్డికి, అంబరిష్‌కు యానాం ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే కళాశాల ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ పరంగా చేపట్టవలసిన కార్యక్రమాలపై చర్చిస్తామన్నారు.

# సవరణ బిల్లు 2017ను రద్దు చేయాలి

## సిఐటియు జిల్లా నాయకులు నూకల బలరాం



రావులపాలెం : దేశంలో అత్యదికంగా ఆధారపడి ఉపాధి పొందుతున్న సంస్థ రవాణా సంస్థ అని, ఇటువంటి సంస్థను కేంద్ర ప్రభుత్వ విధానాలు తీవ్ర సంక్షోభంలోకి గెంటివేస్తుందని సిఐటియు జిల్లా నాయకులు నూకల బలరాం ఆరోపించారు. మోటారు వెహికల్ చట్టం సవరణ బిల్లు 2017ను రద్దు చేయాలని అఖిల భారత రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భముగా ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేసారు. రవాణా రంగంలో 80 మంది ఓనర్ కమ్ డ్రైవరుగా ఉండి జీవనం సాగిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల తో వీరి వీరి జీవనం ప్రమాదకరంగా మారిందని ఆరోపించారు. ఇప్పటికే నోట్ల రద్దు వంటి పలు నిర్ణయాలతో రవాణా రంగం కుదేలైందని, ఇటువంటి చట్టాల వల్ల రవాణా రంగంలోని కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఆర్ధిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. మోటారు వాహన చట్టం మార్పు పేరుతో కఠినమైన నిబంధనలు రూపొందిస్తూ డ్రైవర్లను వాహన యజమానులను జైలుకు పంపాలని డ్రైవింగ్ లైసెన్సు రద్దు, వాహనాల సీజ్, జరిమానాలు భారీగా పెంచే ప్రతిపాదనలు ఈ చట్టంలో ఉన్నాయని, రవాణా రంగంలోని కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, డీజిల్ , పెట్రోల్ ధరలను జిఎస్‌టి పరిధిలోకి తీసుకు రావాలని ప్రభుత్వాన్ని డిమాండు చేసారు. ఈ ర్యాలీలో ఆటో యూనియన్ వర్కర్లు, లారీ ఓనర్ల యూనియన్, టాక్సీ యూనియన్, క్రిషి ట్రాక్టర్ యూనియన్, టాటా ఎసి యూనియన్, ట్రాక్టర్స్ యూనియన్, క్రిషి ట్రాక్టర్స్ యూనియన్, టాటాఎసియూనియన్, నాయకులు వాహన డ్రైవర్లు, యజమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళా వెంకట్రావు విగ్రహం వద్ద హైవేపై మానవహారంగా ఏర్పడి నిరసన తెలియజేసారు. అనంతరం తహశీల్దారు బి.వెంకటేశ్వరరాజుకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్, ఎస్.ఎఫ్.ఐ. జిల్లా నాయకులు కె. ప్రేమ్‌కుమార్, వెంకటరెడ్డి, ప్రకాష్, మసేను, గొల్లపల్లి భాగ్యారావు, శ్రీనివాసరావు, బుల్లిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం పొందిన వ్యక్తి జక్కంపూడి

**-ఎమ్‌పిపి కోట చెల్లయ్య**

రావులపాలెం: మాజీ మంత్రి, దివంగత నేత జక్కంపూడి రామ్మోహనరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోనసీమ ముఖద్వారం, కళావెంకట్రావు సెంటరు వద్ద గల వైఎస్సార్సీపి కార్యాలయంలో దివంగత నేత జక్కంపూడి రామ్మోహనరావు జయంతి సందర్భముగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జిల్లా ప్రతిపక్షనేత సాకా ప్రసన్నకుమార్‌లు హాజరయ్యారు. ముందుగా జక్కంపూడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ అనేక ఉన్నత పదవులు పొంది ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, జిల్లా కార్యదర్శి గొలుగూరి మునిరెడ్డి, వైస్ ఎమ్‌పిపి దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ, మండల కన్వీనర్ దొమ్మేటి అర్జునరావు, గంధం అన్నవరం, కోపెల్ల మల్లి, జనిపిరెడ్డి కృష్ణంరాజు, జక్కంపూడి లక్ష్మీనారాయణ, అడ్డాల సూర్యనారాయణ, ఎమ్‌పిటిసి కొండేపూడి రామకృష్ణ, కప్పల నాగేశ్వరరావు, గన్నవరపు వెంకటరావు, తాడి శ్రీనివాసరెడ్డి, పువ్వల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ ఆదేశాలను పట్టించుకోవద్దు

యానాం: పుదుచ్చేరి ప్రభుత్వ అధికారులు లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి ఆదేశాలను పట్టించుకోవలసిన అవసరంలేదని పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణ సామి అన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి తమ పరిధిని దాటి వ్యవహరిస్తున్నారని ఆమె ఇచ్చే ఆదేశాలను ఎవ్వరూ పట్టించుకోవలసిన అవసరం లేదన్నారు. అధికారులకు సోషల్‌మీడియా ద్వారా ఆదేశాలు ఇవ్వడం, మాట్లాడాన్ని ఆయన వ్యతిరేకించారు. గవర్నర్ స్వతంత్ర వ్యవస్థ కాదని మంత్రి వర్గానికి లోబడి ఉండాలని సుప్రీంకోర్టు సైతం ఇటివల తీర్పునిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. గవర్నర్ క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్ళడం, ఎటువంటి అనుమతులు లేకుండా అధికారులతో సమావేశం ఏర్పాటుచేయడం మంత్రి వర్గం, సిఎంతో ఎటువంటి సంప్రదింపులు లేకుండా వ్యవహరించడాన్ని ఆయన తప్పు పట్టారు. ముఖ్యమంత్రి, మంత్రివర్గం సలహాలను చీఫ్ సెక్రటరీ కార్యదర్శుల ద్వారా ఇవ్వాలని దీనికి మంత్రివర్గం గవర్నర్‌చే ఎటువంటి పరిపాలనా పరమైన రోజువారి కార్యక్రమాల అనుమతులు తీసుకోవలసిన అవసరం లేదన్నారు. గవర్నర్‌కు ప్రత్యేకంగా అధికారాలు ఏమీలేవని ఆయన అన్నారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలి

తాళ్లరేవు: సిపిఎస్ (కంట్రీబ్యూటరీ ఫెన్షన్ విధానం) రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని యుటిఎఫ్ తాళ్లరేవు మండలశాఖ డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌తో క్విట్ సిపిఎస్ పేరున రాష్ట్రవ్యాప్తంగా బైక్ ర్యాలీ, జాత ఆధ్వర్యంలో ఈ నెల 30 నుంచి జరగనున్నదన్నారు. ఈ బైక్ ర్యాలీ ఈ నెల 8వ తేదీన ఉదయం 8 గంటలకు కాకినాడలో బయలుదేరి 9 గంటలకు తాళ్ళరేవు చేరుకుంటుందని యుటిఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు ఎన్. గోవిందరాజులు కార్యదర్శి సిహెచ్ త్రిమూర్తులు తెలిపారు. ఈ నెల 10 వరకు ర్యాలీ నిర్వహించి 11వ తేదీన విజయవాడలో భారీ బహిరంగ సభ జరుగుతుందని ఈ కార్యక్రమానికి ప్రతిఒక్కరూ పాల్గొని జయప్రదంచేయాలని కోరారు.

# నిఘానీడలో పెద్దాపురం

పెద్దాపురం: ప్రస్తుత సమాజంలో నేరం చెయ్యడం ఒక అర్హతగా భావిస్తూ తరచూ నేరాలు చేస్తు తప్పించుకొని తిరుగుతున్నవారిని పట్టుకోవడానికి పోలీసులకు సవాలుగా మారింది. ఈ పరిస్థితిలలో నేరస్థులను తక్షణం అదుపులోకి తీసుకోవడానికి పోలీసుశాఖ, ప్రతి మునిసిపాలిటీ కార్పొరేషన్ పంచాయతీలలో సిసి కెమెరాలు ఏర్పాటుకి నడుంబిగించింది. ఇందులో భాగంగా పెద్దాపురం పట్టణంలోగల దర్గాసెంటర్, మునిసిపల్ సెంటర్, వేములవారి సెంటరు, వెంకటేశ్వరస్వామి గుడి సెంటర్, పాత ఆర్టీసీ బస్ సెంటర్లలో వీటిని ఏర్పాటుచేశారు. నేరస్థుడు ఎంతటివాడైనా తప్పించుకోలేడని పెద్దాపురం సిఐ వైఆర్‌కె. శ్రీనివాసరావు తెలిపారు. మిగిలిన తమ పరిధిలోగల గ్రామాల కూడళ్ళలో కూడా సిసి కెమారాలు ఏర్పాటుచేయబడునని తెలిపారు.

# విద్యార్ధులకు ఆరోగ్య పరీక్షలు

పెద్దాపురం: పెద్దాపురం మండలం ఆర్‌బి కొత్తూరు గ్రామంలోగల మండల పరిషత్ ప్రాథమి పాఠశాలలో 5,6,7 తరగతుల విద్యార్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత ఉన్న విద్యార్ధులు, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని బజారులో రోడ్లమీద అమ్మే పదార్థాలను భుజించరాదని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం కాపాడుకోవడానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సోమశేఖర్, మాధురి పద్మజ, లక్ష్మీ ప్రధానోపాధ్యాయులు అప్పారావు ఉపాధ్యాయులు, శాంతాదేవి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం శానిటరీ సిబ్బంది డ్రస్‌కోడ్ తప్పని సరిగా పాటించాలి :ఈవో జితేంద్ర



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై పనిచేస్తున్న శానిటరీ పారిశుధ్య సిబ్బందితో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎమ్.జితేంద్ర మంగళవారం ఉదయము సమావేశమై శ్రీ స్వామివారి దర్శన మునకు విచ్చేయు భక్తుల పట్ల మర్యాద పూర్వకముగా ప్రవర్తిం చవలెనని,డ్రస్ కోడ్ తప్పనిసరిగా పాటించవలెనని,అలాగే తడి చెత్త,పొడి చెత్త ఎప్పటికప్పుడు వేరువేరుగా చేయవలెనని పారిశుధ్య విషయములో భక్తుల నుండి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా మీ పని మీరు మెరుగుపరచుకోవలెనని ఆదేశాలు ఇచ్చారు.

# ఆటోల సమ్మె పాక్షికం



యానాం: దేశవ్యాప్తంగా ఆటో సమస్యలపై ఆటో యూనియన్‌లు ఇచ్చిన పిలుపుమేరకు నిర్వహించిన సమ్మె పాక్షికంగా జరిగింది. మంగళవారం ఉదయం యానాంలోని యానాం ఆటో రిక్షా డ్రైవర్స్ కో-పరేటివ్ సొసైటీ యూనియన్ ఆధ్వర్యంలో పలు ఆటోలపై యానాంలో ఊరేగి పరిపాలనాధికారి కార్యాలయంవద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం మోటారు వాహన చట్టం సవరణ బిల్లు 2017 బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించడానికి రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నదన్నారు. ఈ బిల్లు వలన రవాణా కార్మికులు తీవ్రంగా నష్టపోతారన్నారు. డీజల్, పెట్రోల్ ధరలు వెంటనే జిఎస్‌టిలో పెట్టాలన్నారు. ఇన్సూరెన్స్ ప్రీమియం ధరలు తగ్గించాలని, రవాణా రంగ కార్మికులకు సంక్షేమం పథకాలు అమలుచేయాలన్నారు.

మోటారు వెహికల్ యాక్టు సవరణ బిల్లును వెంటనే రద్దుచేయా లన్నారు. ఆటో కార్మికులకు ఇఎస్ఐ ఆరోగ్య పథకం అమచేయాలన్నారు. ఇఎస్ఐ కేంద్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు కల్పించమని ఒక జీవో విడుదలచేసిందన్నారు. కాని ఇప్పటివరకు కార్మికులకు ఈ పథకం వర్తించలేదన్నారు. ఈ నిర్ణయాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళాలని పథకాలు అమలుజరిగేలా కృషిచేయా లని కార్మికులు డిమాండ్ చేశారు. అనంతరం పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యే శ్వరరావుకు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అందచేశారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



పరవాడ: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం సక్రమంగా అమలు చేసి, సంక్షేమ చట్టంలో ఉన్న పథకాలు కార్మికులకు అమలు చేయాలని మరిడిమాంబ ఆలయం దగ్గర సమావేశంఏర్పాటుఛేసారు. ఈ సమావేశంలో సిఐటియుజిల్లా ఉపాధ్యాక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడారు. బోర్డులో పథకాలకి చంద్రన్న భీమాతో సంబంధం లేకుండా ప్రమాద బీమా 10 లక్షలు చెల్లించాలని, సహజ మరణానికి 3 లక్షలు చెల్లించాలని, భవన నిర్మాణ కార్మికుల పిల్లలు చదువుకు బోర్డు నుండి ఉపకార వేతనాలు చెల్లించాలని అన్నారు. కార్మికుల వైద్యం కొరకు బోర్డు నిధులు కేటాయించాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులు అక్రమంగా ఇతర శాఖాలకి మళ్లించకుండా, కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పైల పోతునాయుడు , చుక్క సన్యాసిరావు , పైల హరీష్ ,గెడ్డం రమణ , పైల అప్పలనాయుడు, చీపురుపల్లి నాయుడు, పోతల కనకారావు, పైల కనకారావు మరియు కార్మికులు పాల్గొన్నారు.




భీముని పట్నం వై.యెస్.అర్.సి.పి యువజన మరియు విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ ఎల్ఐసి బిల్డింగ్ వద్ద బిఆర్ అంబెడ్కర్ విగ్రహం నుండి కలెక్టర్ ఆఫీసు వరకు జరిగిన ర్యాలీకి భీమిలి నియోజవర్గం నుంచి విద్యార్థి విభాగం మరియు యువజన విభాగం ఆధ్వర్యంలో 30 మంది ర్యాలీలో పాల్గొనటానికి బయల్దేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు, యువజన విభాగం అధ్యక్షులు భింగి.హరికిరణ్ రెడ్డి, బి.ప్రభాకర్,కె. కుమార్, బి.మోహన్, బి.ఏళజీ, కె.మురళి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండగగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

## - సిఎం పర్యటనకు సర్వంసిద్ధం - జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్





పాడేరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని రాష్ట్ర పండగగా నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం, గ్రామదర్శిని ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ సృజన, ఐటిడి ఎపిఒ డి.కె. బాలాజీ, ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ, ఎస్పీ అమిత్ బర్దార్, జాయింట్ కలెక్టర్ -2 ఎ. సిరిలతో కలిసి మంగళవారం పరిశీలించారు. ముందుగా స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ, అనంతరం ఆడారిమెట్ట గ్రామాల్లో పర్యటించారు. ఆ తరువాత మోదకొండమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూలై 16 నుండి ప్రభుత్వం గ్రామదర్శిని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని దానిలో భాగంగా పాడేరు మండలం చింతలవీధి పంచాయతీ ఆడారి మెట్ట గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామదర్శిని కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని స్పష్టం చేశారు. చింతలవీధి పంచాయతీలోని ఎనిమిది గ్రామాల ప్రజలతో సిఎం ముచ్చటిస్తారని చెప్పారు. అనంతరం 10 వేల మంది ప్రజలతో భారీ ఊరేగింపుతో ముఖ్యమంత్రి పర్యటన ఆడారిమెట్ట గ్రామం నుండి పాడేరు పట్టణంలోని అంబేద్కర్ కూడలి వరకు సాగుతుందన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని మధ్యాహ్నం రెండు గంటల నుండి నాల్గు గంటల వరకు ఆదివాసీ దినోత్సం వేడుకలలో పాల్గొంటారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఐటిడిఎలు పాల్గొంటాయని చెప్పారు. వర్షం పడినా అన్ని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే దాదాపుగా అన్ని పనులు పూర్తి చేయడం జరుగుతోందన్నారు. ఐదువేలు ఆర్ఒఎఫ్ ఆర్ పట్టాలు పంపిణీ చేస్తామని చెప్పారు. స్వయం ఉపాధి పథకాల ఉపకరణాలు పంపిణీ చేస్తామని చెప్పారు.

**క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు**

గిరిజన ప్రాంతంలో విలువిద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా ఆర్చరీ ప్రదర్శన ఏర్పాటుచేస్తున్నామని పేర్కొన్నారు. ఆర్చరీ క్రీడాకారులు, గిరిజన కళాకారులతో ముఖ్యమంత్రి ముచ్చటిస్తారని చెప్పారు. ప్రభుత్వం నుండి లబ్ధిపొందిన లబ్ధిదారులు ముఖ్యమంత్రితో మాట్లాడతారన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పథక సంచాలకులు సత్యసాయి శ్రీనివాస్, డ్వామి పథక సంచాలకులు కల్యాణ చక్రవర్తి, గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు విజయకుమార్, ఐటిడి ఎ ఎపి ఒలు, వి. ఎస్ ప్రభాకరరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ వద్ద నిరుద్యోగ గర్జన




కాకినాడ : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల ఉపాధి కొరకు తక్షన చర్యలు చేపట్టాలని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ యువజన విద్యార్థి విభాగం డిమాండ్ చేసింది. ఆపార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగ వంచనపై గర్జన పేరుతో మంగళవారం కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా ఆపార్టీ నేతజక్కంపూడి గణేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇంటికొక ఉద్యోగం లేదా రెండు వేలు రూ నిరుద్యోగ భృతి ఇస్తానన్న చంద్రబాబు నాయుడు నాలుగు సంవత్సరాలు కాలయాపన చేసి ఎన్నికల తరుణంలో కేవలం పదిలక్షల మందికి వెయ్యిరూపాయల నిరుద్యోగ భృతి ప్రకటించడం మోసగించడమేనన్నారు. అరకొర నోటిఫికేషన్‌లతో నిరుద్యోగులను మరోమారు మోసం చేసే ప్రయత్నం చేసిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇంటికో ఉద్యోగం లేదా రెండువేల నిరుద్యోగ భృతి పేరుతో దొంగ హామీతో ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మంది నిరుద్యోగులుండగా కేవలం 10 లక్షల మందికి మాత్రమే నిరుద్యోగ భృతి ఇస్తాననడం ఎంత వరకు సమంజసమన్నారు. ఈ నాలుగేళ్ళలో 721 భారీ, 23వేల చిన్న, మద్య తరగతి పరిశ్రమలు వచ్చాయని 5.57లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని పదేపదే చెబుతున్నారని ఆపరిశ్రమలు ఎక్కడ స్థాపించారో తెలపాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులకు శాశ్వతప్రాతిపదికన నియామకాలు చేపట్టాలని, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్దీకరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ విభజన విభాగ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ద్రవిడ కురువృద్ధుడు ఇకలేరు



#కరుణానిధి
1924 - 2018

























# అధికారుల మాటలకు, మంత్రుల ప్రకటనలకు పొంతన లేదు

## విశాఖ రైల్వే జోన్ హామీ ఏమైంది? .. రైల్వే మంత్రిని కలిసిన మంత్రులు, పార్లమెంటు సభ్యులు

న్యూఢిల్లీ: విశాఖకు రైల్వేజోన్ ప్రకటించి తీరాల్సిందేనని రోడ్లు భవనాల శాఖ మంత్రి సిహెచ్ అయ్యన్న పాత్రుడు డిమాండ్ చేశారు. మంగళవారం విశాఖ రైల్వేజోన్ సాధన కోసం ఉత్తరాంధ్రకు చెందిన మంత్రులు, పార్లమెంట్ సభ్యులు మరియు శాసన సభ్యులు కలిసి ఢిల్లీ వెళ్ళి రైల్వే శాఖ మంత్రి సురేష్ ప్రభును కలిసి రైల్వేజోన్ విషయం గురించి ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా సిహెచ్. అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ప్రధాని మోడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అలాగే విశాఖకు వెంటనే రైల్వేజోన్ ప్రకటించాలని దీనికోసం ఎంతోమంది పోరాటాలు చేస్తున్నారని, ఇప్పటికైనా రైల్వే జోన్ ప్రకటించాలని కోరగా రైల్వే మంత్రి సురేష్ ప్రభు విశాఖకు రైల్వేజోన్ వస్తుందని చెప్పారని ఆయన తెలిపారని, కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాజ్యసభలో రైల్వేజోన్ ఇస్తామని చెప్పారని కాని కేంద్రంలో ప్రభుత్వ అధికారుల మాటలకు, మంత్రుల ప్రకటనలకు పొంతన లేకుండా ఉందని దీనివలన రాష్ట్రానికి అన్యాయం జరిగే పరిస్థితి కనబడుతోందని రైల్వేజోన్ సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు అవంతి శ్రీనివాసరావు, కింజరాపు రామ్మోహననాయుడు, శాసన సభ్యులు మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు వాసుపల్లి గణేష్‌కుమార్, పంచకర్ల రమేష్‌బాబు, వెలగపూడి రామకృష్ణబాబు, పిజివిఆర్ నాయుడు (గణబాబు), పల్లా శ్రీనివాసరావు, పీలా గోవింద సత్యన్నారాయణ, వంగలపూడి అనిత, మాజీ శాసన సభ్యుడు గవిరెడ్డి రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.




ఆంధ్రాకు ప్రత్యేక ప్రతిపత్తి కావాలని, విశాఖపట్నానికి ప్రత్యేక రైల్వే జోన్ కోరుతూ ఢిల్లీలో పార్లమెంట్ భవనం ముందు ధర్నా నిర్వహిస్తున్న తెలుగుదేశం అనకాల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాస్, మంత్రి అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, పల్లా శ్రీనివాస్, రామానాయుడు, పీలా గోవింద్, పిజివిఆర్ నాయుడు (గణబాబు), వాసుపల్లి గణేష్ కుమార్, వంగలపూడి అనితలు ఉన్నారు



# చేనేత అభివృద్ధే నా లక్ష్యం



హైదరాబాద్ : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నాయకుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు.

అకుంఠిత దీక్షతో నిరంతరం శ్రమించే చేనేత కార్మికుల కష్టనష్టాలను తీర్చడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

కాగా, వైఎస్ జగన్ ప్రజాసంకల్ప యాత్రకు విశేషస్పందన లభిస్తున్న సంగతి తెలిసిందే. అన్ని రంగాలకు చెందిన ప్రజలు పాదయాత్రతో తమ చెంతకు వస్తున్న వైఎస్ జగన్‌ను కలసి వారి గోడును వెళ్లబోసు కుంటున్నారు.

వారి బాధలను కష్టనష్టాలను జననేతతో పంచుకుంటున్నారు.

## సుప్రీం జడ్జీగా
# జస్టిస్ జోసెఫ్ ప్రమాణం



న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ జోసెఫ్ ఎట్టకేలకు మంగళవారం (ఆగస్టు 7) ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు సుప్రీం కోర్టు న్యాయమూర్తులుగా ఇందిర బెనర్జీ, వినీత్ శరణ్ కూడా ప్రమాణం చేశారు. వీరిచేత చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా ప్రమాణ స్వీకారం చేయించారు. సీనియారిటీ ప్రకారం వరుసగా జస్టిస్ బెనర్జీ, జస్టిస్ శరణ్, జస్టిస్ జోసెఫ్‌లు ప్రమాణం చేశారు. దీంతో జస్టిస్ జోసెఫ్ పదోన్నతి విషయంలో, గత కొన్నాళ్లుగా కేంద్రానికి, సుప్రీంకోర్టు కొల్లీజియం మధ్య నడుస్తున్న వివాదం ముగిసినట్లయింది.

వీరి ముగ్గురితో కలిపి అత్యున్నత న్యాయస్థానంలో జడ్జీల సంఖ్య 25కు చేరింది. ఇప్పటి వరకు జస్టిస్ బెనర్జీ మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, జస్టిస్ శరణ్ ఒడిశా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, జస్టిస్ జోసెఫ్ ఉత్తరాఖండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు.

# ఎన్డీయేకి వ్యతిరేకంగా ఓటేస్తాం

## వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి



న్యూఢిల్లీ: రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ ఎన్నికల్లో ఎన్డీయేకు వ్యతిరేకంగా ఓటు వేస్తామని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో జాతీయ మీడియాతో మాట్లాడిన విజయసాయి.. తమ పార్టీ నాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సూచనల ప్రకారం తాము ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

ఏపీకి ప్రత్యేక హోదా కోసం వైసీపీ నాలుగున్నర ఏళ్లుగా పోరాడుతోందని, ఏపీకి హోదా ఇస్తామని చెప్పి బీజేపీ మాట తప్పిందని, అందుకే ఆ పార్టీకి కానీ, ఆ పార్టీ మిత్ర పక్షాలకు కానీ తాము మద్దతు ఇవ్వకూడదని నిర్ణయించామని వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి తెలిపారు.

# పంచాయతీ ఎన్నికలకు వెళ్లే ధైర్యం చంద్రబాబుకు లేదు

## శాసనమండలి సభ్యుడు పి.వి.ఎన్. మాధవ్




విజయనగరం - వాయిస్‌టుడే : రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు వెళ్లే ధైర్యం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడకి లేదని ఎమ్మెల్సీ మాధవ్ అన్నారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీకి కొత్త జనసత్వాలు వచ్చాయన్నారు. బీజేపీ రాష్ట్రానికి ఏం చేసింది. అనే విషయాన్ని ప్రజలకు వివరిస్తున్నామన్నారు. గిరిజన యూనివర్సిటీకి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. త్వరలోనే ఉత్తరాంధ్రకు విశాఖ రైల్వేజోన్ రాబోతుందన్నారు. బీజేపీ పెద్దలు పలు సందర్భాల్లో ఈ విషయాలను తెలియజేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులను పూర్తిచేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలలు వంటి నిర్వహణ టిడిపి ప్రభుత్వం ఏజెన్సీలకు అప్పగించి ఉద్యోగాలు అమ్ముకోవడం జరిగిందని ఆరోపించారు. నిరుద్యోగ భృతిపై నిరుద్యోగులను తెలుగుదేశం ప్రభుత్వం దగాచేసిందన్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. ఎన్నికలకు వెళ్లే ధైర్యం టిడిపి ప్రభుత్వానికి లేదన్నారు. రైతులు, మహిళలు, ప్రజల్లో తెలుగుదేశంపై పూర్తి వ్యతిరేకత ఉందన్నారు. దొడ్డిదారిలో తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో పరిపాలన చేస్తుందన్నారు. దమ్ముంధైర్యం ఉంటే తక్షణమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు పాకలపాటి మురళి, పెద్దింటి జగన్మోహనరావు, బైరెడ్డి శివప్రసాదరెడ్డి, జయరాజు, ముద్దాడ మధు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ శాఖ భూముల బదలాయింపుపై
# తమకు ఎలాంటి సంశయం లేదు

### అన్ని విషయాలూ ఖరారు చేస్తా
### మంత్రి కేటీఆర్ ట్వీట్‌కు నిర్మలా స్పందన

హైదరాబాద్ : రక్షణ శాఖ భూముల బదలాయింపు విషయంపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్.. కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ట్వీట్ చేశారు. కేటీఆర్ ట్వీట్‌పై కేంద్రమంత్రి స్పందించారు. రక్షణ శాఖ భూముల బదలాయింపుపై తమకు ఎలాంటి సంశయం లేదన్నారు. అధికారులు వివరాలన్నీ సేకరించి ఖరారు చేస్తారని ఆమె పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల విషయంలోనూ ఇలాగే వ్యవహరించామని కేంద్రమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్‌కు మంత్రి కేటీఆర్ కృతజ్ఞతలు చెప్పారు. హైదరాబాద్ ప్రజల ప్రయోజన దృష్ట్యా త్వరితగతిన సమస్యను పరిష్కారించాలని కేంద్రమంత్రికి కేటీఆర్ విన్నవించారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

## భవిష్యత్‌లో స్వర్ణపతకం
# తప్పక గెలుస్తా

**- నాకు ఫైనల్ ఫోబియా లేదు - రజత పతకం సాధించడం సంతోషంగా ఉంది**

**- స్వర్ణ పతకానికి శతవిధాలా కృషి చేశా - స్టార్ షట్లర్ పీవీ సింధు**



హైదరాబాద్: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించడం సంతోషంగా ఉందని స్టార్ షట్లర్ పీవీ సింధు అన్నారు. స్వర్ణ పతకం సాధించేందుకు శతవిధాలా కృషి చేశానని... తొలి రౌండ్‌లో మారిన్‌కు గట్టి పోటీ ఇవ్వగలిగానని సింధు అన్నారు. చైనాలో ఇటీవల జరిగిన ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో సింధు రజత పతకం సాధించిన సంగతి తెలిసిందే. అనంతరం స్వదేశానికి చేరుకున్న సింధు మంగళవారం గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో మీడియాతో మాట్లాడారు.

ప్రపంచ ఛాంపియన్‌షిప్ అనేది పెద్ద టోర్నీ అని.. అక్కడ అందరూ గట్టి ప్రత్యర్థులే ఉంటారని సింధు అన్నారు. అందరూ పతకం సాధించాలన్న లక్ష్యంతోనే అక్కడికి వస్తారని.. తాను కూడా అలాగే వెళ్లానని తెలిపారు. తాను వంద శాతం ఏకాగ్రతతో ఆడినందువల్లే రజత పతకం సాధించగలిగానన్నారు. తనకు ఫైనల్ ఫోబియా లేదని.. చాలామంది ఫైనల్‌కు రాకుండానే వెనుదిరుగుతున్నారని సింధు తెలిపారు. ఫైనల్లో ఓడిపోయానని బాధపడే బదులు.. తన ఖాతాలో మరో పతకం వచ్చిందని సంతోషపడతానని పేర్కొన్నారు. వచ్చే ఏడాది తనకు స్వర్ణ పతకం వచ్చేందుకు చాలా అవకాశాలు ఉన్నాయన్నారు.

## అంతర్జాతీయ చెస్ బాక్సింగ్‌లో
# గంగోత్రికి బంగారు పతకం




కొయ్యూరు : మండలంలోని మూలపేట పంచాయతీ కొండ సంత గ్రామానికి చెందిన బత్తుల హిహిర నాగశ్రీ గంగోత్రి అంతర్జాతీయ చెస్ బాక్సింగ్‌లో సబ్ జూనియర్ 55 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించింది. తండ్రి మోహన్ అందించిన వివరాల మేరకు ప్రపంచ సబ్ జూనియర్ 55 కేజీల విభాగంలో చివరి వరకు పోరాడి బంగారు పతకం సాధించడంపై కోచ్ కె.అబ్బు కృషి ఎంతో ఉందన్నారు. గతంలో కూడా జాతీయ స్థాయి, జిల్లా స్థాయిలో బంగారు పతకాలు సాధించారన్నారు. గంగోత్రి నర్సీపట్నం జెడ్పీ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతూ క్రీడల పట్ల మక్కువతో ఎంతో కృషి చేసిందన్నారు. గంగోత్రి కలకత్తా వెళ్లి ప్రపంచ చెస్ బాక్సింగ్‌లో గత నెల 23 నుంచి 30వ తేదీ వరకు జరిగిన ఈ పోటీలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పిఒ వారితో పాటు బిజెపి నేతలు ఎమ్మెల్సీ మాధవ్, లోకులగాంధీలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వం గంగోత్రికి ప్రోత్సహించి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని గిరిజన యువతకు ప్రోత్సాహం అందించేలా కృషి చేయాలని తండ్రి మోహన్ కోరారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com